




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

ఆదివారం 07.01.2024 | సంపుటి : 10 సంచిక : 178 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :








హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




# అవినీతిపరుల భరతం పట్టండి

## అక్రమార్కులపై ఎప్పటికప్పుడు కొరడా ఝుళిపించండి

- ఏసీబీ ప్రక్షాళనకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు!
- పోలీసు నియామకాలు, భవంతుల నిర్మాణాలపై ప్రత్యేక ఫోకస్
- ఏసీబీ డీజీ సీవీ ఆనంద్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేక భేటీ

సర్కారు వ్యవస్థల ప్రక్షాళనకు ముమ్మర కసరత్తు ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. తెలంగాణలోని అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నడుం బిగించింది. ప్రజలకు పారదర్శక పాలనను అందించేందుకు ప్రభుత్వ విభాగాలను పటిష్టం చేసే దిశగా సాగుతోంది. అందులో భాగంగానే అవినీతిపరులను గుర్తించి వారిపట్ల తీసుకోవాల్సిన చర్యలకు శ్రీకారం చుడుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఏసీబీ డీజీ సీవీ ఆనంద్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక భేటీ అయ్యారు. గతానుభవాలను, జరిగిన లోపాలపై ఆరాతీసి తదుపరి కార్యాచరణ, అవసరమైన వ్యవస్థాగత నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్టు తెలిసింది.



హైదరాబాద్ బ్యూరో, జనవరి 6 (జనంసాక్షి) : తెలంగాణలో అవినీతి అంతమొందించి, ప్రజలకు సుపరిపాలనను దరిచేర్చాలని భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కారు.. అందుకనుగుణంగా పనులు చేపడుతున్నది. తాజాగా ఏసీబీ డీజీతో జరిగిన భేటీలో అవినీతిపరుల భరతం పట్టాలని, అక్రమా ర్కులపై ఏమాత్రం ఉపేక్షించకుండా కొరడా ఝుళిపించాల్సిందేనని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. అదే విధంగా ఏసీబీ ప్రక్షాళనకు తగువిధమైన చర్యలు చేపట్టాలని సూచించినట్టు సమాచారం. కొత్త జిల్లాలవారీగా ఒక్కో పోలీసు అధికారిని నియమించి క్షేత్రస్థాయిలో దృష్టిపెంచడం, సమాజంలో జరిగే అవకతవకలను అరికట్టడం కోసం నిరంతరం భేటీలు కావాలని సీఎం సూచించారు. పటిష్ట పాలన కోసం కొత్త భవంతులు నిర్మించి ప్రభుత్వ సేవలను మరింత విస్తృతం చేసేందుకు తగిన ప్రతిపాదనలు కూడా రూపొందించాలని సీఎం ఆదేశించారు. అవినీతి ఏ స్థాయిలో ఉన్నా వెనుకాముందు ఆలోచించకుండా కారణమైనవారిని

మిగతా 2లో..

# ఇస్రో మరో ఘనత

## గమ్యస్థానం చేరుకున్న ఆదిత్య ఎల్1స్పేస్ క్రాఫ్ట్

హాలో కక్ష్యలోకి వ్యోమనౌక ప్రవేశం • శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని మోడీ

• 127 రోజులపాటు 15 లక్షల కి.మీ సూర్యుని దిశగా సుదూర ప్రయాణం




బెంగళూర్(జనంసాక్షి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ఘనత సాధించింది. సూర్యున్ని అధ్యయనం చేసేందుకు నింగిలోకి పంపించిన ఆదిత్య ఎల్1స్పేస్ క్రాఫ్ట్ విజయవంతంగా తన గమ్యస్థానాన్ని చేరుకుంది. ఈ స్పేస్ క్రాఫ్ట్ ను తుది కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు శనివారం చేపట్టిన కీలక ప్రక్రియ విజయవంతమైంది. భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కి.మీ దూరంలోని లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి ఈ వ్యోమనౌకను సాయంత్రం 4 గంటలకు ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహం ఐదేళ్ల పాటు సేవలందించనుంది. హాలో కక్ష్య నుంచి ఇది నిరంతరం సూర్యున్ని పర్యవేక్షిస్తుంది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ ట్వీట్ చేసి తెలిపారు. ప్రయోగం విజయవంతం చేసిన శాస్త్రవేత్తలను అభినందించారు. భారతదేశం మరో

మిగతా 2లో..



# హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతా అభివృద్ధి

## మూడు క్లస్టర్లుగా తెలంగాణ విభజన

ఔటర్‌రింగ్ రోడ్డులోపల ప్రాంతం అర్బన్, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య సెమీ అర్బన్, ఆర్ఆర్ఆర్ తర్వాత రూరల్ క్లస్టర్‌గా విభజన

- పెట్టుబడులకు ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం • వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్
- సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తాం • గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరణ
- ఫార్మాసిటీలతో ప్రజారోగ్యం పాడవ్వద్దు • జనావాసాలకు దూరంగా పరిశ్రమలు
- బల్క్ డ్రగ్ ఉత్పత్తి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతం అర్బన్ క్లస్టర్‌గా, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్, ఆర్ఆర్ఆర్ తర్వాత ప్రాంతమంతా రూరల్ క్లస్టర్‌గా విభజించనున్నట్లు సీఎం చెప్పారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తి సంస్థల అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "పెట్టుబడులు ఆహ్వానించేలా ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం అమలు చేస్తాం. హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతటా అభివృద్ధి చేస్తాం. అన్నిరంగాల పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తాం. కొత్తగా ఫార్మా విలేజీలు నిర్మిస్తాం. 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలి. సుదీర్ఘ లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేవారి ప్రతి పైసాకు రక్షణ కల్పిస్తాం. పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా.. అన్ని ప్రాంతాల్లో జరగాలి. పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాలి. ఫార్మాసిటీపై ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయి. ఇది ఒకే చోట కాకుండా ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌కు 14 రేడియల్ రోడ్లు, 12 హైవేల కనెక్టివిటీ ఉంది. ఓఆర్ఆర్, హైవేలకు దగ్గరలో ఉండేలా.. సుమారు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్‌ను అభివృద్ధి చేస్తాం.

మిగతా 2లో..

## సామాన్యప్రజలకు అందుబాటులో మెట్రో

ఎయిర్‌పోర్టు మార్గంపై మరోసారి స్పష్టత ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):సీఐఐ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మెట్రో రైలు విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు స్పష్టతనిచ్చారు. గతంలో గచ్చిబౌలి నుంచి ఎయిర్‌పోర్టు వరకు 32 కి.మీ మేర ప్రణాళికలు రూపొందించారని, దాని వల్ల

మిగతా 2లో..

## జీహెచ్ఎంసీలో కీలక అధికారులకు స్థానచలనం

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక అధికారుల బదిలీలపై ప్రధానంగా దృష్టి సారించింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో అధికారులను బదిలీ చేస్తూ ప్రక్షాళన మొదలుపెట్టింది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మహానగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ)పై కూడా దృష్టి సారించిన ప్రభుత్వం.. ఏళ్ల తరబడి ఒకే చోట ఉన్న అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా ఉన్న తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు వి. మమతను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్

మిగతా 2లో..

## న్యాయం జరిగే వరకు రాహుల్ యాత్ర

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే • యాత్ర లోగో విడుదల




న్యూఢిల్లీ(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 14న ప్రారంభించనున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర లోగోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఈ యాత్ర 'న్యాయం జరిగే వరకు' అన్నారు. పార్లమెంట్‌లో సమస్యలు లేవనెత్తేందుకు ప్రభుత్వం

మిగతా 2లో..



# ప్రతీకార దాడులు

## ఇజ్రాయెల్‌పై 60కిపైగా రాకెట్లతో విరుచుకుపడ్డ హెజ్‌బొల్లా

టెల్‌అవీవ్(జనంసాక్షి):ఇజ్రాయెల్‌పై లెబనాన్ తీవ్రవాద దళం హెజ్‌బొల్లా ప్రతీకార దాడులకు దిగింది. శనివారం 60కిపైగా రాకెట్లతో విరుచుకుపడింది. 'మౌంట్ మెరోన్'పై ఉన్న గగనతల నిఘా స్థావరం వైపు 62 రాకెట్లను ప్రయోగించామని, అవి నేరుగా లక్ష్యాన్ని తాకాయని వెల్లడించింది. బీరుట్ సమీప ప్రాంతంలో సీనియర్ హమాస్ నేతను హతమార్చిన ఘటనపై ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించిన మరుసటి రోజే ఈ దాడులు నిర్వహించింది. ఇది కేవలం ప్రారంభమేనని పేర్కొంది. ఇజ్రాయెల్ జరిపినట్లుగా భావిస్తున్న ఇటీవలి దాడిలో హమాస్ డిప్యూటీ రాజకీయ నేత సలేహ్ అరౌరి హతమైన విషయం తెలిసిందే. దీనికి గట్టి బదులు ఇవ్వని పక్షంలో లెబనాన్ మొత్తం ఇజ్రాయెల్ దాడులకు గురవుతుందని ఉగ్రసంస్థ నాయకుడు హసన్ నస్రల్లా శుక్రవారం పేర్కొన్నాడు. హెజ్‌బొల్లా దాడులను టెల్ అవీవ్ ధ్రువీకరించింది. రాకెట్లు ప్రయోగించిన ఉగ్రవాదులపై ఎదు రుదాడి చేపట్టినట్లు వెల్లడించింది. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.

# ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్‌లో వణుకు

అమలు కాకుండా అడ్డంకులు సృష్టించే కుట్రలు • భారాస తీరుపై మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అడ్డుపుల్లల వేస్తూ అవినీతిని కప్పిపుచ్చుకునే కుట్రలకు దిగుతోందన్నారు. శనివారం నాడు ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించకపోతే బాగుంటుందని.. బీఆర్ఎస్ , బీజేపీ కలలు కంటున్నాయని.. వారి కలలను నిజం కానివ్వబోమని త్వరలోనే హామీలను అమల్లోకి తీసుకువస్తామని చెప్పారు. డిసెంబర్ 28వ తేదీన కాంగ్రెస్ ఆవిర్భవించిందని.. అదే రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఎన్నికల ముందు ప్రకటించామని హామీలను తప్పకుండా అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసించారని అందుకనే ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్

మిగతా 2లో..

# బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు

రైలుకు, పోలింగ్ కేంద్రాలు, స్కూళ్లకు నిప్పుపెట్టిన దుండగులు

ఆందోళనల్లో నలుగురు మృతి • పార్లమెంటు ఎన్నికలకు ముందురోజు ఘటనలు



ఢాకా(జనంసాక్షి): పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఐదు ప్రాథమిక పాఠశాలలు, పలు పోలింగ్ కేంద్రాలకు నిప్పంటించారు. ఆదివారం దేశవ్యాప్తంగా జరగనున్న ఎన్నికలకు అంతరాయం కలిగించే లక్ష్యంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని పోలీసులు

మిగతా 2లో..

## జమిలి ఎన్నికలపై సలహాలివ్వండి

దేశప్రజలకు మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీ ఆహ్వానం



దిల్లీ(జనంసాక్షి): 'ఒకే దేశం – ఒకే ఎన్నిక'పై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రజల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేలా.. ప్రస్తుతం

మిగతా 10లో..

## భోపాల్‌లో కలకలం

వసతిగృహం నుంచి 26 మంది బాలికల మిస్సింగ్..!

10లో

## మళ్లీ రూ.2 వేల నోట్ల మార్పిడి

ఆర్‌బిఐ, పోస్టాఫీసుల్లో మార్చుకునే అవకాశం

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07.01.2024



# మాజీ రాష్ట్రపతితో సీఎం భేటీ

## సీఎంను కలిసిన మాజీ గవర్నర్ నరసింహన్

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సన్మానించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలావుంటే మాజీ గవర్నర్ నరసింహన్ శనివారం సిఎం రేవంత్‌ను కలిశారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. సిఎం ఆయనను సత్కరించారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది. సిఎంగ ఆరేవంత్ ప్రమాణం చేసి పాలన సాగిస్తున్నారు. సరిగ్గా నెలరోజులు కావచ్చింది. ఈ క్రమంలో ఇద్దరు ప్రముఖులను కలవడం విశేషం.



# హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతా అభివృద్ధి

ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ పరిశ్రమలు ఉండాలి. జహీరాబాద్‌లో ఐటీ, ఫార్మా, హెల్త్, ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. రక్షణ, నావికా రంగం పరికరాల తయారీకి అపార అవకాశాలున్నాయి. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తాం. సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం అందిస్తాం. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా యువతను భారంగా భావించడం లేదు. పారిశ్రామిక అభివృద్ధిలో వారు భాగస్వాములు అయ్యేలా చూస్తాం. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు స్కిల్స్ వర్సిటీ పెడతాం. ఇక్కడ డిగ్రీలు పొందిన వారికి ఉపాధి లభించేలా ఉండాలి. ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునేలా యువత సామర్థ్యాలు పెంచుతాం" అని పేర్కొన్నారు. వెల్‌స్పన్ గ్రూప్ ఛైర్మన్ బి.కె.గోయెంకా సీఎం రేవంత్‌ను కలిశారు. తెలంగాణలో ఐటీ సేవల రంగంలో రూ.250 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత తెలిపారు. వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఐటీ అభివృద్ధికి సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు వివరించారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకంతకు విలువ కూడా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి



అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని అభివృద్ధి చేసే ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. జహీరాబాద్‌లో ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఎన్నికలు, రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదని, అపోహాలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను ఆఫీసు, క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటా నని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదా రులను ఆహ్వానించారు. తమతోనూ, ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వీరిని తాము భారంగా భావించడం లేదని అన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందన్నారు. సమావేశంలో సీఎస్ కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీలో కీలక అధికారులకు స్థానచలనం

అర్బన్ మేనేజ్‌మెంట్‌కు బదిలీ చేసింది. మమత.. కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా 2010 నుంచి 2018 వరకు పనిచేశారు. 2018 నుంచి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ఆమె స్థానంలో ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్‌ను నియమించింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి డిప్యుటేషన్ రద్దు చేసి ఆయన స్థానంలో ఐఏఎస్ అధికారి స్నేహ శబరీష్‌కు బాధ్యతలు అప్పగించింది. వీరితో పాటు మరికొంత మంది డిప్యూటీ కమిషనర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్‌ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ మూసీ నది అభివృద్ధి సంస్థ ఎస్‌ఈగా బదిలీ అయ్యారు. అక్కడ ఎస్‌ఈగా ఉన్న మల్లికార్జునుడిని ఈఎన్‌సీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జీహెచ్‌ఎంసీ ఫలక్‌నుమా డిప్యూటీ కమిషనర్‌గా వై.శ్రీనివాస్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌గా వి.నర్సింహ, సంతోష్‌నగర్ డిప్యూటీ కమిషనర్‌గా ఎ.నాగమణి, చార్మినార్ డిప్యూటీ కమిషనర్‌గా ఎ.సరిత, ఫలక్‌నుమాకు అసిస్టెంట్ కమిషనర్‌గా డి.లావణ్యను నియమిస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అవినీతిపరుల భరతం పట్టండి

కఠినంగా శిక్షించాల్సిం దేనని ముఖ్యమంత్రి సూచించినట్టు తెలుస్తోంది. ఇటీవల ఎన్నడూ లేనివిధంగా భారీస్థాయిలో ఐపీఎస్ బదిలీలు చేపట్టిన విషయం విదితమే. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పలు వురు అధికారులు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాజీనామాలు చేయడం, గత సర్కారుకు అనుకూ లంగా ఉన్నవారిని ఇటీవలే బదిలీలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ముక్కు సూటిగా పనిచేసే అధికారులకే కాంగ్రెస్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే సిన్సియర్‌గా పేరొందిన సీవీ ఆనంద్‌ను ఏసీబీ డీజీగా నియమించినట్టు భావిస్తున్నారు. అవినీతి నిరోధక శాఖను ప్రక్షాళన చేసి బీఆర్‌ఎస్ హయాంలో చోటుచేసుకున్న లోపాలను ఎత్తిచూపేందుకూ సర్కారు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది.

# సామాన్యప్రజలకు అందుబాటులో మెట్రో

సామాన్య ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదన్నారు. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ ప్రాంతాల నుంచి ఎక్కువమంది సొంత వాహనాల్లోనే విమానాశ్రయానికి వెళ్తారన్నారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ-ఫలక్‌నుమా-ఎయిర్‌పోర్టు, ఎల్బీనగర్-ఎయిర్ పోర్టు మార్గాలను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళుతుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు ఇస్తుంటారని.. అందుకే ఈ మార్గం చాలా ఉపయోగకరంగా ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఛైర్మన్‌గా రేవంత్‌రెడ్డి

## నియమించిన పార్టీ అధిష్టానం

**హైదరాబాద్(జనంసాక్షి):**
లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవుతోన్న కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాలకు ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలను ఏర్పాటు చేసింది. తెలంగాణలో ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఛైర్మన్‌గా సీఎం రేవంత్‌రెడ్డిని అధిష్ఠానం నియమించింది. ఆయనతో పాటు మొత్తం 25 మందికి ఎన్నికల కమిటీలో చోటు లభించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, సీతక్క, దామోదర రాజనర్సింహ, సీనియర్ నేతలు జానారెడ్డి, వి.హనుమంతరావు, మధుయాష్కీ, సంపత్ కుమార్, రేణుకా చౌదరి, బలరామ్ నాయక్, జగ్గారెడ్డి, గీతారెడ్డి, అజహరుద్దీన్, అంజన్‌కుమార్ యాదవ్, మహేశ్వర్ కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ, ప్రేమ్‌సాగర్‌రావు, పొదెం వీరయ్య, సునీతారావుతో పాటు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులకు అవకాశం కల్పించింది.

# త్వరలోనే ప్రజల్లోకి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్

## ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

## కోలుకున్నాక ఇక జిల్లాల పర్యటనలు

## పెద్దపల్లి పార్లమెంట్ సమీక్షలో హరీశ్ రావు వెల్లడి




**హైదరాబాద్,జనవరి6(జనంసాక్షి):** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని అన్నారు. ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతుబంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని అన్నారు. మొన్నటి ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదని అన్నారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం, సత్తా ఏమిటో చూపిద్దామని ' కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ముందు ముందు మంచి రోజులు వస్తాయని అన్నారు

# నైనీ బ్లాకు నుంచి ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి

## సీఎండీ బలరామ్ సమీక్ష

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ ఏడాది సింగరేణిలో ప్రారంభించనున్న నాలుగు కొత్త గనులతో పాటు, మరి కొన్ని నూతన బొగ్గు బ్లాకులను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణి భవన్‌లో శనివారం కొత్త గనులపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో పలు అంశాలపై చర్చించారు. ఒడిశాలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాకు ప్రస్తుత పరిస్థితిపై సీఎండీ సమీక్షించారు. చివరి దశ అనుమతులకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు. దీనిపై ఒడిశా సీఎంతో చర్చించేందుకు డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని భువనేశ్వర్ వెళ్లనున్నారని తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నైనీ బొగ్గు బ్లాకు నుంచి ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని, అయితే, తొలి ఏడాది 60లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించాల్సిన వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది అక్కడ కనీసం 30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు సన్నద్ధం కావాలని ఆదేశించారు.

# 13 నుంచి ఇంటర్ విద్యార్థులకు సెలవులు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. తెలంగాణలోని జూనియర్ కాలేజీ విద్యార్థులకు సంక్రాంతి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సెలవులు ఇచ్చారు. సెలవుల సమయంలో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని బోర్డు హెచ్చరించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు సెలవులు ఇచ్చింది. తిరిగి 17వ తేదీన కళాశాలలు ప్రారంభమవుతాయని తెలిపింది.

# ముగిసిన ప్రజాపాలన దరఖాస్తులు

## కోటి దాటిన దరఖాస్తుల సంఖ్య

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. అభయహస్తం కింద ఇప్పటివరకు సుమారుగా కోటి 9 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో గృహలక్ష్మి, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీ జనవరి 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ.500కే సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రూ.5లక్షల యువ వికాసం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.2,500 సాయం, రూ.4వేల పింఛన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాలాంటి హామీలను ఇచ్చింది. అధికారంలోకి రావడంతో ఇప్పటికే ఆరోగ్యశ్రీ, ఉచిత ప్రయాణం ప్రారంభించగా.. మిగిలిన గ్యారెంటీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశంతో ఈ నెల 28వ తేదీ నుంచి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. గత నెల 28వ తేదీ నుంచి ఇవాళ సాయంత్రం వరకు అభయహస్తం దరఖాస్తులు స్వీకరించారు.

# జోరుగా పెండింగ్ చలాన్ల క్లీయరెన్స్

## రూ. 67 కోట్లు వసూలు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల క్లియరెన్స్‌కు విశేష స్పందన లబిస్తోంది. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు ప్రభుత్వం భారీగా డిస్కౌంట్ ఇచ్చిన నేపథ్యంలో వాహనాదారులు చలాన్లను చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 76లక్షలకు పైగా చలాన్లను క్లియర్ చేసుకున్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 59 లక్షల పెండింగ్ చలాన్స్ కట్టాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 77 లక్షల చలాన్లు క్లియర్ చేసినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్ తెలిపారు. ఈ చలాన్లకు సంబంధించి శనివారం వరకు రూ. 67 కోట్లు వసూలయ్యాయని పేర్కొన్నారు. హైదరాబాద్ కమిషరేట్‌లో రూ. 18 కోట్లు, సైబరాబాద్ కమిషనరేట్‌లో రూ. 14 కోట్లు, రాచకొండ కమిషనరేట్‌లో రూ. 7.15 కోట్లు వసూలయ్యాయని చెప్పారు. ట్రాఫిక్ చలాన్ల వెబ్‌సైట్‌లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఫేక్ చలాన్ వెబ్‌సైట్‌లను నిలిపివేశామని తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు

అనుమానిస్తున్నారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా శివారులో ఉన్న గాజీపూర్‌లో చోటుచేసుకున్న ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 'మేం పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేశాం. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం' అని తెలిపారు. శుక్రవారం కొందరు దుండగులు రైలుకు నిప్పుపెట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. దానివల్ల నలుగురు ప్రాణాలు కోల్పోయారు. గత డిసెంబరులోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన సంగతి తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బీఎన్‌పీ) డిమాండ్ చేయగా షేక్ హసీనా ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బీఎన్‌పీ బహిష్కరించింది. ఈ క్రమంలో ప్రస్తుత ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమేనని



సర్వేలు చెబుతున్నాయి. ఘటనపై దేశ ప్రధాని షేక్ హసీనా తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అటు దేశ ప్రధాన ప్రతిపక్షమైన బీఎన్‌పీ పార్టీ కూడా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ విధ్వంసం కచ్చితంగా కుట్రపూరిత చర్యేనని, దీనిపై ఐరాస పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. గత డిసెంబరులోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లో జనవరి 7న పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. వీటిని పర్యవేక్షించేందుకు దాదాపు 120 మంది విదేశీ పరిశీలకులు ఇప్పటికే ఢాకా చేరుకున్నారు. వీరిలో భారత ఎన్నికల కమిషన్ నుంచి ముగ్గురు ప్రతినిధులు కూడా ఉన్నారు. ఇక, ఎన్నికలు జరిగే వరకు ఏ పార్టీకీ సంబంధం లేని ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బీఎన్‌పీ) డిమాండ్ చేయగా.. షేక్ హసీనా ప్రభుత్వం అందుకు తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బీఎన్‌పీ బహిష్కరించింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమే అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# ఆరు గ్యారెంటీలతో బీఆర్‌ఎస్‌లో వణుకు

ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బ్జడెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాకముందే ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్‌ఎస్ నాయకులు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్లు బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి అర్హులైన ఏ ఒక్కరికీ కూడా ఇంటి స్థలం ఇవ్వలేదని.. కొత్త ఇళ్లను నిర్మించలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రాలను విడుదల చేశామని చెప్పారు. కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలా.. అన్న బీఆర్‌ఎస్‌కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి.. కాంగ్రెస్ కావాలి అని ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారాన్ని గత ప్రభుత్వం మోపినప్పటికీ.. ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇస్రో మరో ఘనత

మైలురాయిని చేరిందని ప్రకటన చేశారు. భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో గల లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి ఆదిత్య ఎల్1ను శాస్త్రవేత్తలు పంపించారు. అక్కడ సూర్యుడిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్ 1 లక్ష్యం. సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదేననే సంగతి తెలిసిందే. గత ఏడాది సెప్టెంబర్ 2వ తేదీన శ్రీహరికోట నుంచి ప్రయోగం చేపట్టారు. వ్యోమనౌక ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు కీలక సమాచారాన్ని ఆదిత్య ఎల్1 అందించనుంది.

# న్యాయం జరిగే వరకు రాహుల్ యాత్ర

అనుమతించట్లేదని, అందుకే తాము ఈ న్యాయ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మణిపూర్‌లో ఇటీవల ఎన్నో దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. వాటిపై ప్రధాని మోదీ అనేక చోట్ల ప్రసంగాలిచ్చారు కానీ.. ఆ రాష్ట్రానికి మాత్రం వెళ్లలేదన్నారు. దీనిపై మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే తొలిసారి 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని, అందుకే తమ గళాన్ని వినిపించేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని చెప్పారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో జనవరి 14న ప్రారంభమయ్యే 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' మార్చి 30న ముగుస్తుందని ఖర్గే చెప్పారు. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుందన్నారు.

# అలస్కా ఎయిర్‌లైన్స్ ఘటన.. డీజీసీఏ అలర్ట్

**దిల్లీ(జనంసాక్షి):** అలస్కా ఎయిర్‌లైన్స్ ఘటన నేపథ్యంలో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అప్రమత్తమైంది. బోయింగ్‌కు చెందిన 737-8 మ్యాక్స్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించింది. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది."అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737-9 మ్యాక్స్ విమాన ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు బోయింగ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. దేశంలో ఏ విమానయాన సంస్థ 737-9 విమానాలను వినియోగించడం లేదు. అయినా ముందు జాగ్రత్త చర్యగా 737-8 విమానాల్లో అత్యవసరంగా ఒకసారి తనిఖీలు చేపట్టాలి" అని డీజీసీఏ విమానయాన సంస్థలకు సూచించింది. పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియో బయల్దేరిన అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డోర్ ఒక్కసారిగా ఊడింది. 16 వేల అడుగుల ఎత్తులో జరిగిన ఈ ఘటన అనంతరం విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు లోనయ్యారు. మరోవైపు బోయింగ్ 737-9 విమానాల సేవల్ని అలస్కా నిలిపివేసింది. దీంతో 65 విమానాలు ఎయిర్‌పోర్టులకే పరిమితమయ్యాయి.

తెలంగాణ ప్రభుత్వము
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారి కార్యాలయము
సెంట్రల్ బిల్డింగ్ డివిజన్, హైదరాబాద్
ఈ-ప్రొక్యూర్‌మెంట్
NIT No.041/E.E(R&B)/CBD/DB/HD/e-proc./23-24/907 Dt:6/01/2024
హైదరాబాద్‌లో (2) బిల్డింగ్ మేయింటేనెన్స్ పనులు చేయుట.(మొత్తం ఈసీవీ రూ.7,33,763).బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు మొదలు తేది: 6.01.2024 మ॥ 1.45 గం॥లకు. బిడ్ దాఖలుకు చివరితేది: 10.01.2024 మ॥ 1.45 గం॥లకు. మిగతా వివరాలకు
https://tender.telangana.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు(ఆర్ & బి)
సెంట్రల్ బిల్డింగ్ డివిజన్, హైదరాబాద్
DIPR No.2415-DP/CL/ADVT/1/2023-24

## వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి
# ప్రణాళికలు రచించండి

- రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



**వరంగల్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) :** నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అభిప్రాయపడ్డారు.శనివారం హన్మకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా లతో పాటు జిల్లాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై సమీక్షించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధికి ఇప్పటి వరకు స్మార్ట్ సిటీ,ముఖ్య మంత్రి హామీ నిధులు, జనరల్ ఫండ్ కింద చేపట్టిన అభివృద్ధి పనులు ఏయే దశల్లో ఉన్నాయని,పూర్తయిన పనులు, పురోగతి లో ఉన్న పనులు,చేపట్టాల్సిన పనులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ (తూర్పు) నియోజక వర్గం నకు సంబందించి, బల్దియా,కుడా, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, డి ఆర్ డి ఏ, అటవీ, ఇరిగేషన్ తదితర విభాగాల పనుల పురోగతిని అడిగి తెలుసుకొని రాబోయే 5 సంవత్సరాల కాలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు? ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు? ఇంకా చేపట్టాల్సిన పనులు వంటి అంశాలపై అధికారులతో ఈ సందర్భంగా సమీక్షించారు. నగరానికి చక్కని ఫేస్ లిఫ్ట్ ఇవ్వడానికి కుడా ద్వారా చేపట్టాల్సిన పనులైన వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి ఆలయ మాడ వీధులు,ఇన్నర్ రింగ్ రోడ్ ల పనులను యుద్ధ ప్రాతిపాదికన చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఈ సమావేశం లో కుడా సి పిఓ అజిత్ రెడ్డి, డిఆర్‌డిఓ సంపత్ రావు, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్,ఆర్ డి ఓ వాసు చంద్ర, డిసిపి ప్రకాష్ రెడ్డి,కుడా ఈ ఈ భీమ్ రావు,సెక్రెటరీ మురళి, బల్దియా ఈ ఈ లు శ్రీనివాస్ రాజయ్య సంజయ్ కుమార్, జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్ రెడ్డి,, డీఆర్డీఓ సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శనివారానికి సరిగ్గా నెలరోజులు అవుతుందని, అయినప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలీదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన చందానగర్, లింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రజా పాలన దరఖాస్తు నమోదు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వం కాదని, కేవలం చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం జరిగిందన్నారు. పదేళ్ల పాలనలో కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసిందని, రాష్ట్ర ఖజానాలో ఖాళీ చేసి కల్వకుంట్ల కుటుంబాల ఫామ్ హౌస్ ల్లో నింపుకోవడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే లక్షల కోట్లు అవసరమవుతాయని, మరోవైపు తెలంగాణ రాష్ట్రంలోని విలువైన సంపదను, భూములను, వనరులను పూర్తిగా కొల్లగొట్టిన కెసిఆర్ అండ్ కంపెనీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిల్లు జేబులనే మిగిల్చిందని ఆయన దుయ్యబట్టారు. అయినప్పటికీ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమానికి సర్వశక్తులు ఒడ్డుతుందన్నారు. ప్రభుత్వ అందజేస్తున్న ప్రతి పథకాన్ని రాష్ట్రంలోని నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రధానంగా ఆరు గ్యారెంటీ ల హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడంద్వారా జీవితాలను, కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. శనివారంతో రాష్ట్రంలో మొదటి విడత ప్రజా పాలన ముగుస్తుందని, దరఖాస్తు చేసుకోనివారు నిరాశ పడకుండా మరో ఆరు నెలల్లో రెండో విడత ప్రజా పాలన దరఖాస్తు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, అప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వాలిదాసు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు కృష్ణ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, విరేశం గౌడ్, అజిమ్ ఖాన్, చందనగర్ డివిజన్ అధ్యక్షులు అలీ, లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు జంజీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ్, నాయకులు గౌస్, షఫీ, ప్రసాద్ ముదిరాజ్, అజిముద్దీన్, ప్రవీణ్ కుమార్, మిరాజ్, అజామ్, నర్సింగ్ రావు, నందు యాదవ్, పాషా, సాయి కిషోర్, రవి, రాంబాబు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌ను తెరిపించాలి

- శామీర్‌పేట్ మండల సీఐటీయూ కార్యదర్శి కిష్టప్ప

**శామీర్‌పేట్, జనవరి 6 (జనంసాక్షి) :** మూతపడిన ఈఎస్ఐ డిస్పెన్సరీను వెంటనే తెరిపించి కార్మికులను అనారోగ్యం పాలుకాకుండా కాపాడాలని శామీర్‌పేట్ మండల సిఐటియు కార్యదర్శి కిష్టప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం శామీర్‌పేట్‌లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ మూతపడడంతో దాని ముందు సీఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. శామీర్‌పేట్ మండలంలోని పరిశ్రమలల్లో పని చేస్తున్న కార్మికుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీని అద్దె చెల్లించకపోవడంతో యజమాని తాళం వేసినట్లు చెప్పడం శోచనీయమన్నారు. ఈఎస్ఐ మేనేజ్‌మెంట్ వెంటనే చర్యలు తీసుకొని కార్మికులను అనారోగ్యం పాలు కాకుండా చూడాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులతో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కార్యదర్శి కిష్టప్ప, కార్మికులు గణేష, స్వామి రెడ్డి,సింహ చలం, వరలక్ష్మి, రజిత, సుధాకర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి
- కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ



**ఎల్బీనగర్, జనవరి 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిపోయాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలో 60 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మందిరంలో ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండలానికి సంభందించిన 32 మంది లబ్ధిదారులకు, తుక్కుగూడ మునిసిపాలిటీకి చెందిన 28 మందికి సుమారు 60 లక్షల పై చిలుకు నిధుల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....ఆడబిడ్డ పెళ్ళికి మేన మామ లాగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.గతంలోనే మంజూరు అయిన కోడ్ రావటంతో ఆగిన చెక్కుల పంపిణీని నేడు చేపడుతున్నట్లు వెంటనే ఖాతాల్లో జమ చేసుకోవాలన్నారు. ఏడున్నర ఏళ్లలో మహేశ్వరం మండలం లో 2345 మందికి 20 కోట్ల 65 లక్షల 75 వేల రూపాయలు ఈ పథకం కింద అందించినట్లు తెలిపారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా కుల,మత,ప్రాంత,రాజకీయాలతో సంభంధం లేకుండా నేరుగా లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు. 16 వేల మందికి మహేశ్వరం నియోజకవర్గములో అందించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు,మానవీయ కోణంలో ఆలోచించి, దూర దృష్టితో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు.తద్వారా సమాజంలో భారీగా మార్పులు వచ్చాయన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోగా, యూనివర్సిటీ లు అమ్మాయిలతో నిండాయన్నారు. కాకతీయ, ఉస్మానియా, తెలంగాణ, యూనివర్సిటీలు 70 నుంచి 80 శాతం వరకు పూర్తిగా అమ్మాయిలతో నిండిపోయాయన్నారు. అదేవిధంగా ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డ ల గౌరవం పెంచేందుకు కృషి చేసామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిపోయా యని, విద్యార్థులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆల్పాహారా పథకం కూడా దేశ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో అమలు చేయాలని ఆలోచిస్తుందని తెలిసిందని,ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు ద్వారా కూడా ప్రభుత్వ ఆస్పత్రులల్లో ప్రసవాలు పెరిగాయని అన్నారు. ప్రజలందరికి నూతన సంవత్సర, రానున్న సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో లక్షతో పాటు తులం బంగారం తో కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు అందుకుంటారని ఆశిస్తున్నట్లు సబితమ్మ తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తహశీల్దార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, లబ్దిదారులు,అధికారులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనర్ పరిధిలో పలువురు డీసీపీల నియామకం






**శేరిలింగంపల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు డిసిపిలు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయా నూతన డిసిపి లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ని మర్యాద పూర్వకంగా కలిసి తమని తాను పరిచయం చేసుకున్నారు. సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి గా కొత్తపల్లి నరసింహ, రాజేంద్రనగర్ డిసిపి గా శ్రీనివాస్, సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ విభాగం డిసిపిగా శిల్పవల్లి, సైబరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ విభాగం డిసిపి గా సృజన కర్ణం, మేడ్చల్ ఎస్ఓటి విభాగం డీసీపీగా శ్రీనివాస్ దన్నరపు పదవి బాధ్యతలు స్వీకరించి సైబర్ సీపీని కలవడం గమనార్హం. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించడంలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, కమిషనరేట్ పరిధిలో నూతనంగా డిసిపిలుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అధికారులంతా ఇప్పటివరకు తమ విద్యుక్త ధర్మాన్ని ఎంతో నిబద్ధతతో కొనసాగించిన వారేనని, ఇకముందు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైతం ఇదే తరహా బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రజల ఆతర అభిమానాలను చూరగొనడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సిపి అభిలాష మహంతి ఆశాభావం వ్యక్తంచేశారు.

## కొడంగల్‌లో వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం
# ఏర్పాటుకు స్థల పరిశీలన




**కొడంగల్, జనవరి 6 (జనంసాక్షి) :** కొడంగల్ నియోజకవర్గంలో వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అనువైన స్థల పరిశీలనకు శనివారం రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి బొమ్మరాస్పేట్, కొడంగల్‌లోని బుల్కాపూర్ గ్రామంలో అవసరమైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కడా) స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్వీకే నగేష్, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టుకు స్థలం, భవన సదుపాయానికి కృషి చేస్తా

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్‌రూరల్, జనవరి 6 (జనంసాక్షి) :** జిల్లా కోర్టుకు స్థలంతోపాటు భవన సముదాయానికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు సముదాయంలోని బార్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సభాపతి విచ్చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనను శాలువాలు, పూల బొక్కెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.తన దృష్టికి వచ్చిన జిల్లా కోర్టుకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించే దిశగా ప్రస్తుతం నీటిపారుదల శాఖ వినియోగించుకుంటున్న క్యాడ్ స్థలాన్ని కోర్టు అవసరాల కోసం కేటాయించడానికి జిల్లా యంత్రానికి సూచిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు జిల్లా కోర్టు సముదాయానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు స్థల పరిశీలన చేపడుతామని ఆయన అన్నారు. జిల్లాను అధిక నిధులను కేటాయించి అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని రోడ్ల నిర్మాణాలకు గాను 400 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి గాను 225 కోట్లు నిధులు మంజూరి చేయడం జరిగిందని, 25 కోట్లతోనే పనులు చేపట్టారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**నా జీవితం మీకు అంకితం.. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

'నా జీవితం మీకు అంకితం.. మీ కష్టసుఖాల్లో నేనుంటా' అని సభాపతి తెలిపారు. మీ మన్ననలను పొందుతా.. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరికీ చేరుస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను నెరవేరుస్తూ సమస్యల పరిష్కార దిశగా అందరినీ భాగస్వాములను చేస్తూ ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు. కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ సౌకర్యం కల్పించడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కోటిపల్లి ప్రాజెక్టుకు రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు. సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ అనంతసేన్ రెడ్డి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బసవరాజ్, గోవర్ధన్ రెడ్డి, యాదవ రెడ్డి, సంపూర్ణ ఆనంద్, మాధవరెడ్డి మహమ్మద్ రఫీ లతో పాటు ఇతర న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూసీ బ్యూటిఫికేషన్‌కు ముందడుగు

- సబర్మతి, యమున రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను అధ్యయనం చేసిన ఆమ్రపాలి
- నమామిగంగ ప్రాజెక్ట్ డిజి అశోక్ కుమార్ తో భేటీ



**హైదరాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్(ఎంఆర్‌డీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) ఆమ్రపాలి ఆధ్వర్యంలో అధికారుల బృందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును, యమునా రివర్ ను సందర్శించి అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమై అధ్యయనం చేశారు.

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఇటీవల మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. జనవరి 3న మూసీరివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ఎండి ఆమ్రపాలి అహ్మదాబాద్ సందర్శించారు. శనివారం యమున ప్రాజెక్టును సందర్శించారు. ఆయా ప్రాజెక్టులకు అనుసంధానంగా ఉన్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి)లను, వాటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నమామి గంగా ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్(డిజి) అశోక్ కుమార్‌తో కలిసి చర్చించారు. ఆ రెండు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల ఉన్నతాధికారులు తమ అనుభవాలను మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఎండి అమ్రపాలికి వివరించారు. అహ్మదాబాద్ మున్సిపల్ ఉన్నతాధికారి తెన్నరసన్, సబర్మతి రివర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్(సిఇ) జగదీష్ పటేల్, జనరల్ మేనేజర్(జిఎం) సుశాంత్ భాటియా, నమామి గంగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడి) విశిష్ట, ఉన్నతాధికారులు ఎన్. కే.మదన్, పీయూష్ గుప్తా తదితరులతో మూసి రివర్ ఫ్రంట్ అధికారులు సమావేశమయ్యారు.

# ప్రజాపాలనను ఓర్వలేక విమర్శలు

- టీపీసీసీ ప్రజాప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్, జనవరి 6 (జనం సాక్షి):** తొమ్మిదిన్నర సంవత్సరాలు రెండు పరియాయాలు తెలంగాణ ప్రజలను మోసం చేసింది చాలక ప్రజా పాలనను చూసి ఓర్వలేకపోతున్నారని టీపీసీసీ ప్రజాప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. శనివారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రజలను మోసం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన దోచుకునే అహంకారం తగ్గలేదని ఆయన అన్నారు. గతంలో హామీలను పూర్తిగా వైఫల్యం చెందిన పార్టీ రైతులకు రుణమాఫీ చేయడంలో గానీ, ఉద్యోగులకు ఉద్యోగాల నియామకాలు, దళితులకు మూడు ఏకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ముస్లిం, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్లు కట్టించడంలో, తెలంగాణ రాష్ట్రం ప్రజాధనాన్ని నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రాజెక్టులు కట్టి లక్షల వేల కోట్ల ధనాన్ని వృధా చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంటే ఓర్వలేక నెల రోజులు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచెటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర పరిపాలన ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నీడగా ఉండే విదంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి అందరం మద్దతుగా ఉంటూ కార్యకలాపాలను సజావుగా సాగించేందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు. తెలంగాణలో దాదాపు 13 పార్లమెంటు స్థానాలను గెలిపించి సోనియాగాంధీ, రాహుల్గాంధీలకు బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు.

## ముజీబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆస్పత్రిలో పేదవారికి ఆహారం



**హైదరాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.యస్.ఏం. హుస్సేని (ముజీబ్) రెడ్ హిల్స్‌లోని యం.ఏన్.జే. క్యాన్సర్ హాస్పిటల్‌లో 500 ఇన్‌పేషెంట్ అటెండర్‌లకు పరిశుభ్రమైన ఆహారాన్ని ఏర్పాటు చేశారు. యంఎన్‌జే హాస్పిటల్‌లో ప్రత్యేకంగా నెలలో రెండుసార్లు లేదా మూడుసార్లు పేదవారికి ఆహారం అందించడం మరింత సంతృప్తిని, ఆశీర్వాదాలను ఇస్తుందని డాక్టర్ ముజీబ్ మీడియాతో అన్నారు. కుటుంబం, స్నేహితులు, యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని అసాధ్యమని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఖలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్రా, ఎంఎన్‌జే యూనిట్ సెక్రటరీ బి. శివకుమార్, ఇఎస్ఐ రాజ్‌కుమార్, మహ్మద్ చౌష్ పాల్గొన్నారు.

# యూజీసీ.. ఎంఫిల్ కోర్సును రద్దు చేయటంలో ఔచిత్యం ఉందా?

**ఈ అకడమిక్ ఇయ్యర్ లో మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్ కోర్సులో చేరాలని ఉత్సహ పడుతున్న విద్యార్థల అభిలాషను నిరూత్సాహ పరుస్తూ గత నవంబర్ 2022న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూ.జీ.సీ.) ఆ కోర్సును రద్దు చేసిన్నట్లు చేసిన ప్రకటన వారిని తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే, దశాబ్ధాలుగా కొనసాగుతున్న ఈఎంఫిల్ కోర్సును ఎందుకు రద్ధు చేశారో కారణాలను మాత్రం యూజీసీ ప్రకటించలేదు.ఒక కోర్సును కొనసాగించాలా? తిరస్కరించాలా? దాని స్థానంలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టాలా అనే విషయంలో అంతిమ నిర్ణయం తీసుకొనే అధికారం యూజీసీకి ఉంది.దానిని ఎవరూ ప్రశ్నించటం లేదు. ఒక కోర్సను ప్రారంభించటానికీ లేదా అర్ధాంతరంగా రద్ధు చేయటానికి సహేతుక కారణాలను వెల్లడించడం విద్యార్ధులకు ఉపయోగకరంగా ఉంటుంది.**




ఎంఫిల్ అనేది పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధన కోసం చేసే షార్ట్ టరమ్ కోర్సు .ఇది పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు డాక్టోరల్ (పీహెచ్.డీ)కోర్సుల మధ్య ఉన్నటువంటి మిడ్‌వే కోర్సు.పీహెచ్‌డీ అనేది దీర్ఘకాలిక పరిశోధన కోర్సు.ఇది సైన్స్ సబ్జెక్టులలో దాదాపు నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది.(అవసరమైతే రీసెర్చ్ సూపర్ వైజర్)అనుమతితో కాలపరిమితిని యూనివర్సిటీ పొడిగిస్తుంది.అలాగే పీల్డ్ డేటా కలెక్షన్ పై ఆధారపడిన ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ మరియు హ్యూమానిటీస్ సబ్జెక్టులకు 4-5 సంవత్సరాలకు మించి కాలపరిమితి ఉంటుంది.

పీహెచ్.డీ వంటి దీర్ఘకాలిక కోర్సును కొనసాగించలేని వారు కేవలం మూడు సెమిస్టర్‌ల వరకు మాత్రమే ఉండే ఎంఫిల్‌ని రీసెర్చ్ స్కాలర్లు ఎంచుకోవచ్చు.గతంలో యం.లిట్ (%మీఠ్% )కోర్సు పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత అనేక విశ్వవిద్యాలయాలలో ఉనికిలో ఉండేవి. కానీ,1970లలో, ఈ కోర్సుకు బదులు కొత్తగా ఎంఫిల్ తో దానిని భర్తీ చేశారు.ఆ విధంగా పరిశోధన ద్వారా పేరు మాత్రమే ఎంఫిల్ డిగ్రీకి మార్చబడింది.తత్వశాస్త్రం సాహిత్యంతో సహా అనేక రంగాలకు కలిగి ఉన్నందున ఇది మాస్టర్ ఆఫ్ లిటరేచర్ (%మీఠ్%) కాదు, %ళ్రాష్ట్రణ% (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ)లో వలె మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ (ఎంఫిల్) అని పేరు మార్చారు. దీనికి ప్రధాన కారణం విద్యార్ధులు సాధారణంగా ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కోర్సులు బోధించే కళాశాలల్లో లెక్చరర్ వృత్తిని చేపట్టాలనుకుంటే ఎంఫిల్ వంటి షార్ట్‌డ్యూరేషన్ కోర్సును ఎంచుకుంటారు.యూనివర్శిటీలు, ఐఐటీలు,ఐఐఎంలు మరియు ఇతర జాతీయ పరిశోధనా సంస్థల్లో టీచింగ్/పరిశోధనా పొజిషన్‌లను స్వీకరించడానికి, పీహెచ్‌డీ అవసరం. అయితే,ఇటీవలి కాలంలో యూజీసీ ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఫ్యాకల్టీగా పనిచేయటానికి ప్రవేశ స్థాయిలో పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి కాదు. అని యూజీసీ తెలిపింది.

నిజానికి టీచింగ్, రీసెర్చ్ అనేవి ఒకే నాణేనికి ఉండే రెండు పార్శ్వాలు వంటివి.టీచింగ్ ప్రొఫెషన్ లో పనిచేసే ప్రతి ఒక్కరికీ చక్కటి బోధనా నైపుణ్యాలతో పాటు పరిశోధనా దృక్పథం ఉండటం అవసరం.ఇవిరెండూ పరస్పర ఆధారితాలు.పోషకాలు కూడా.వీటిని విడివిడిగా చూడలేం. ఇంటర్మీడియట్ స్థాయిలో బోధించే లెక్చరర్ల కు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (యం.ఈ.డీ )చాలా వరకు ఉపయోగ పడుతుంది.ఎందు కంటే ఇంటర్ విద్యార్ధులు 15-16 సంవ్సరాల టీన్ ఏజ్ లో ప్రవేశిస్తారు. ఆ వయసు లోని వారి మానసిక స్థితి భిన్నంగా ఉంటుంది. జీవితాన్ని మలుపు తిప్పే పరిస్థి ఉంటుంది. కనుక వారికి బోధించటానికి జూనియర్ కాలేజీల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లకు ఎడ్యుకేషన్ సైకాలీజీలో శిక్షణ పొందటం అవసరం.కానీ ఇంటర్మీడియేట్ బోర్డ్ ఆ నిబంధన విధించ లేదు.

ఇక అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వందశాతం బోధనే ఉంటుంది.పరిశోధనా అవకాశాలు,వనరులు,వసతులు ఉండవు. కనుక వారికి పీజీతో పాటు పరిశోధనా దృక్పధం కోసం ఎం.ఫిల్. డిగ్రీ ఉంటే సరిపోతుంది.ఇవి మైనర్,మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయటానికి అధ్యాపకులకు ఉపయోగపడతాయి. యూనివర్సిటీ సర్వీసులలోకి వెళ్ళ దలచిన వారికీ పీ. హెచ్.డీ తప్పని సరిగా అవసరం అవుతుంది.అక్కడ పీజీ విద్యార్ధులకు బోధనతో పాటు పరిశోధనా నైపుణ్యాలు అలవాటు కావాలి. అంతే కాకుండా యూనివర్సిటీలు పీహెచ్.డీ కోర్సులతో పాటు అనేక విషయాల్లో రీసెర్చ్ ప్రాజెక్ట్ లను కూడా అనుబంధంగా చేపడతాయి. యూనివర్సిటీలు ప్రధానంగా పరిశోధనా కేంద్రాలుగా ఉంటాయి.

ఏదేమైనా, పరిశోధన అనేది ఇప్పటివరకు అన్వేషించని అంశాన్ని ఎంచుకున్న సరికొత్త విషయం. దాన్ని క్రమబద్ధమైన విచారణచేసి, పరిశోధనతో కొత్త జ్ఞానాన్ని వెలికితీయడం కావచ్చు లేదా ఇప్పటికే ఉన్న జ్ఞానం లేదా డేటాకు కొత్త జ్ఞానాన్ని జోడింపు కావచ్చు.ఒక విధంగా, పరిశోధన యొక్క ఉద్దేశ్యం ఇప్పటికే ఉన్న జ్ఞానం యొక్క సరిహద్దులను విస్తరింపజేయడం.అటువంటి జ్ఞానావిష్కరణ ఈ సమాజానికి భౌగోళిక సరిహద్దులు లేని మానవ కళ్యాణానికి తోడ్పడాలి. బోధన కోసం పరిశోధన అనేక స్వాభావిక ప్రయోజనాలను అందిస్తుంది. పరిశోధన తనంతట తానుగా నిలబడగలిగినప్పటికీ, బోధనకు పరిశోధనతో విలువను నూతనంగా జోడిస్తుంది. పరిశోధనా డిగ్రీని కలిగి ఉన్న ఉపాధ్యాయుడు తన బోధనకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తాడు.అతడు విద్యార్ధులలో హేతుబద్ధత మరియు ప్రశ్నించే వైఖరిని పెంపొందించ గలుగుతాడు.



విద్య ఉద్దేశ్యం దాని సంపూర్ణతలో జ్ఞానాన్ని పొందడం. పరిశోధన బోధనను అత్యంత ప్రభావవంతమైన మార్గంలో భర్తీ చేస్తుంది. విశ్వవిద్యాలయాలు మరియు జాతీయ ఉన్నత విద్యా సంస్థలలో అధ్యాపకులుగా పరిశోధకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది కారణం. ఎంఫిల్ ఆవశ్యకత పీహెచ్‌డీ వంటి పరిశోధనా కోర్సులకు ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి, కాలేజియేట్ స్థాయిలో టీచింగ్ పొజిషన్‌లను చేపట్టాలనే ఆసక్తి ఉన్నవారు ఎంఫిల్ వంటి సంక్షిప్త కోర్సుతో బాగా రాణించగలుగుతారు.గతంలో విద్యా నిపుణులు తమ విజ్ఞతతో ఎంఫిల్ కోర్సును రూపొందించారు. విదేశాల విశ్వవిద్యాలయాలు సైతంఎం.ఫిల్. ను ఇప్పటికీ కలిగి ఉన్నాయి.వాటిని రద్ధు చేయలేదు.ఎం.ఫిల్. కోర్సులో పరిశోధన యొక్క మూలాధార సూత్రాలు పరిశోధకుడికి అందించబడతాయి. పరిశోధన యొక్క సాధారణ సూత్రాలు ప్రతి బ్రాంచ్‌కు సాధారణం. ఇది ఎంఫిల్ కోర్సు కళాశాల స్థాయిలో కాబోయే ఉపాధ్యాయుడు సమర్థవంతమైన ఉపన్యాసకుడి గా రాణించటానికి తగినంత సమాచారం, ఉత్సాహం మరియు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని అందిస్తుంది.ఎంఫిల్ కోర్సు ప్లస్ 2 మరియు అండర్ గ్రాడ్యుయేట్ తరగతులలో ఉపాధ్యాయులకు ఒక వరం. ఎంఫిల్‌ను రద్దు చేయడం వల్ల దాని ప్రయోజనం కోసం పనిచేస్తున్న స్వల్పకాలిక పరిశోధన కోర్సును తిరస్కరించడమే కాకుండా కళాశాలల్లోని విద్యార్థులను చాలా ప్రతికూల స్థితిలోకి నెట్టినట్లు అవుతుంది. ఎంఫిల్ తొలగింపు దాని స్థానంలో ఏదైనా కొత్త కోర్సును ప్రవేశపెట్టడం ద్వారా స్పష్టంగా భర్తీ చేయలేదు.ఇది ఆరోగ్యకరమైన విద్యా వ్యవస్థకు మంచిదికాదు.ఈకోర్సును రద్దు చేస్తే పీజీ కీ పీహెచ్.డీ. కీ మధ్య శూన్యత (వాక్యూమ్)ను సృష్టించడమే అవుతుంది. అయితే, రీసెర్చ్ డిగ్రీలను కలిగి ఉన్న ఉపాధ్యాయులను తిరస్కరించినందున అలాంటి కళాశాలల్లోని విద్యార్థులే ఎక్కువ నష్టపోతున్నారు.పీహెచ్‌డీ ఉన్న పరిశోధకులు సాధారణంగా యూనివర్సిటీలు మరియు ఐఐటీలను ఎంపిక చేసుకుంటారు. కళాశాలల్లో ఉద్యోగాలు చేయడానికి ఇష్టపడరు. అందువల్ల, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఎటువంటి పరిశోధనా నేపథ్యం ఉన్న ఉపాధ్యాయులచే బోధించబడే అవకాశాన్ని పొందలేరు. ఎం.ఫిల్.ను రద్దు చేయటం పరిశోధన కోర్సును తిరస్కరించడమే కాకుండా, డిగ్రీ స్థాయిలో ఉన్న విద్యార్థులను బలహీనపరుస్తుంది, ఎందుకంటే వారు ఇప్పుడు మెరుగైన-అర్హత కలిగిన లెక్చరర్ల ప్రయోజనాలను పొందలేరు.

అందువల్ల యూనివర్సిటీల్లో ప్రస్తుతం ఉన్న ఎంఫిల్ కోర్సును రద్దు చేయాలనే యూజీసీ నిర్ణయంపై పునరాలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత ఎంఫిల్ కోర్సులో ఉన్న ప్రయోజనాలు మరియు విద్యార్థులు ఎదుర్కొనే ప్రతికూలతల దృష్ట్యా,యూజీసీ పునరాలోచించి, ప్రస్తుత ఎంఫిల్ కోర్సును ఇలాంటి మధ్యవర్తిత్వ పరిశోధనతో భర్తీ చేసేంత వరకు కొనసాగించాల్సిన అవసరం ఉంది.ఈ రీసెర్చ్ డిగ్రీలను కలిగి ఉన్న ఉపాధ్యాయులను తిరస్కరించడం వల్ల విద్యార్థులు నష్టపోతారు.దేశంలోని ప్రస్తుతం పనిచేస్తున్న, రిటైర్డ్ విద్యావేత్తలు యూజీసీకి తగిన సూచనలు, సలహాలు ఇవ్వగలరు.

డాక్టర్ కోలాహాలం రామ్ కిశోర్,
వరంగల్, 9849328496

# 420 కౌన్?

**జనం తిరస్కరించిన వారు 420 నా? లేక నియంత పాలనను కూల్చి ప్రజాస్వామ్య ప్రభుత్వం ను ఏర్పాటు చేసినవారు 420 నా? ఎవరిక్కడ 420? కౌన్ చార్సవ్ 20?రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో ఏర్పడడం ను బిఆర్ ఎస్ నేతలు అస్సలు జీర్ణించుకో లేక పోతున్నారు!వారికి మింగుడు పడడం లేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల్లో కొందరు మాట్లాడిన తీరు, గత తమ ప్రభుత్వం దంక బజాయించుకున్న తీరు,ఇది ముఖ్యం గా మాజీ మంత్రి కేటీఆర్ లాంటి వారి ముఖంలో ఆ అహం స్పష్టంగా కనిపించింది. అందుకే కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని, సహజంగా చీటీర్లను 420 అని అంటారు, ఆ పదంను కాంగ్రెస్‌కు ఆపాదిస్తూ చిత్తం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.**



నిజానికి చీటింగ్ చిట్టా బిఆర్ఎస్ దే ఓపెన్ చేస్తే కని పిస్తుంది.420 కాదు,1260 అని బిఆర్ఎస్ ను అనవచ్చు, కుడి, ఎడమల అంతా దగా, మోసం, స్వంత ఆస్తుల ను భారీగా పెంచుకున్న పరిస్థితి, వందల కోట్ల ఆస్తులు, ప్రభుత్వ భూముల ఆక్రమణ,ప్రాజెక్ట్ లలో కమిషన్లు, నిధుల మళ్లింపులు,విచ్చలవిడిగా అధికారం ను వాడుకోవడం, రాజరికం, అసమానతలు, ఉద్యమ కారుల పట్ల, గ్రాస్ రూట్ లెవల్ కార్యకర్తల, ప్రజల పట్ల చులకన భావం, మితి మీరిన అహంకారం, గర్వం, పదవులను శాశ్వితం గా భావించి, తమ రాజరికం ను కొనసాగించడం, రాష్ట్రం ను అప్పుల పాలు చేయడం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పూర్తిగా విస్మరించడం, మొత్తం పాలనను అవినీతి మయం చేయడం ను ఏమంటారు? తెలంగాణ ఉద్యమం, తెలంగాణ సాధన నుంచి మొన్న బిఆర్ఎస్ పది ఏండ్ల పాలన కూలి పోయేంత వరకు ఎవరు జనం ముందు చీటర్ లు గా నిలిచారో ప్రజలకు ఎరుక, ఎవరు తెలంగాణ ప్రజల ఆత్మభిమానం ను దెబ్బ తీశారో తెలంగాణ సమాజానికి ఎరుక,35 శాతం మంది కూడ పోలింగ్ లో పాల్గొనని సిటీ లో నాలుగు సీట్లు సాధించి, లెక్కలు చెబుతున్నారు. ఇంకా తాము ఎందుకు ఓడిపోయారో కూడ తెలిసి, తెలియకుండా వ్యవహరించడం, నెల రోజులు కూడ పూర్తి కాని కాంగ్రెస్ ప్రభుత్వం మీద కారు కూతలు కూయడం, ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేయడం, ఏమైంది ఆరు గ్యారంటీ ల సంగతి అంటూ మాట్లాడడం, నిజంగా అధికారం పోయిన ఫ్రస్టేషన్ లో,వారి ఓపిక ఏ మేరకు ఉందో, ఎందుకు అంత ఆగం అవుతున్నారో జనానికి బాగా తెలుసు! జనం కర్రు కాల్చి వాత చాలా స్ట్రాంగ్ గా పెట్టారు. రేపు పార్లమెంట్ లోనూ ఇదే పరిస్థితి పునరావృతం అవుతుంది. ఎలాంటి అనుమానాలు అక్కరలేదు. ఇది నిజం, నేల మీది నిజం, బిఆర్ఎస్ బాసుల్లారా!ఇప్పటికైనా నిజం తెలుసుకోండి!పది ఏండ్ల మీ పాలన సామాన్యులకు ఎంత దూరం ఉండిందో జగమెరిగిన సత్యం!ఇతరుల మీద ఆరోపణలు చేసే వారు, ముందు తమ లోటు, పాట్లను కనీసం ఒక్కసారి చెక్ చేసుకోవాలి, ఆ అలవాటు బిఆర్ఎస్ కు లేదు అనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు జనం ఎవ్వరు కూడ మీ సుద్దుల లాంటి మాటలు వినడానికి సిద్ధంగా లేరు!అనే వాస్తవాన్ని గుర్తిస్తే మంచిది. విషయం త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో దూద్ కా దూద్, పానీకా పానీ కానున్నది! అంటే అతిషయోక్తి కాదు! ఇప్పటికైనా 420 కౌన్? అనేది అర్థం అయిపోయి ఉంటుంది, ఇంకా అర్థం కాకుంటే ఏమి చేయగలం!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# మరణం నా చివరి చరణం కాదు!

తెల్లారింది లెగండోయ్ కొక్కరోకో ... అంటాడు ఓ కవి, నిద్రామత్తులో జోగుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి దండోరా చేతపట్టుకొని లేదా డమరుకం చేతపట్టుకొని గొంతుచించుకొని లేలేత ప్రభాత కిరాణాలు మీ కోసం వేచి చూస్తున్నాయి లేవండి ఆస్వాధించండి మీ మీ కర్తవ్య నిర్వహణలో నిమగ్నం కండి అంటూ సమాజాన్ని తట్టిలేపే ప్రయత్నం చేస్తుంటారు కొందరు. అలాంటి వారిలో ముందు వరసలో ఉంటారు కవులు. అలాంటి కోవకు చెందిన వారిలో అలిశెట్టి ప్రభాకర్ (12.1.1954 - 12.1.1993) కవిత్వం ముందు వరుసలో ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రతికింది కొద్ది కాలమే అయిన సమాజం అనే విశాలమైన "కాన్వాస్" పై బలమైన సాహిత్య ముద్రను వేసి "తాను మరణించి జనులకి కవితనందించి" అన్నట్లుగా జీవిత కాలంలో తను చూసిన పరిస్థితులను, అనుభవించిన పేదరికాన్ని సమాజంలోని వైరుధ్యాలను చూస్తూ ఓ వైపు వ్యాధి (క్షయ) ముదిరి చావుకి దగ్గరౌతున్నా అదరక చెదరక బెదరక కలాన్ని ముందుకు నడిపి కవితా సేద్యం చేసిన కవికర్షకుడు అలిశెట్టి ప్రభాకర్. ఎర్ర పావురాలు (1978), మంటల జెండాలు, చురకలు (1979), రక్తరేఖ (1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభగీతం (1990), సిటీలైఫ్ (1992) మొదలైన కవిత్వ సంకలనాలు అచ్చువేసి తెలుగు సాహిత్యంపై తనదైన ముద్రను వేశాడు.



**ఒక నక్క**
**ప్రమాణస్వీకారం చేసిందట**
**ఇంకెవర్నీ మోసగించనని**
**ఒక పులి**
**పశ్చాత్తాపం ప్రకటించిందట**
**తోటి జంతువుల్ని సంహరించినందుకు**
**ఈ కట్టుకథ విని**
**గొర్రెలింకా**
**పుర్రెలూపుతూనే ఉన్నాయ్**

నేటి రాజకీయ నాయకులకు వర్తించే అక్షర సత్యాలు పై వాక్యాలు అమాయకత్వం, అజ్ఞానం వున్నచోట తెలివి కలవాడే అజమాయిషీ చేస్తాడు అనేదానికి నిదర్శనంగా ఈ కవితను ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రముఖ రాజనీతి తత్త్వవేత్త హెర్బర్ట్ స్పెన్సర్ "బలవంతుడిదే రాజ్యం" అన్నట్లుగా బలహీనుడు ఎప్పుడు బలవంతుడి చెప్పు చేతల్లోనే అనిగిమనిగి ఉండడం, అధికారం మరియు అంగబలం ధనవంతులకే అనుకూలంగా ఉండటం వాస్తవమే కదా! ఎన్నికల తంతు వస్తే చాలు లేనిపోని హామీలు వాగ్ధానాలు గుమ్మరించి ప్రజల్ని "గొర్రెల్ని" చేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలో తొక్కటం అమాయకులైన ప్రజలు ఇంకా పాలకులపై ఆశలు పెట్టుకోవడం వారి అవివేకానికి నిదర్శనం. ఈ వాక్యాలు నేటి రాజకీయ నాయకులకు, దేశంలోని ప్రస్తుత పరిస్థితులకు ప్రతిబింబాలు.

**బలవంతంగా**
**విద్యార్థుల్ని**
**పుస్తకాలకి**
**శిలువేసి**
**సంవత్సరాల**
**మేకులు**
**దిగేసి**
**వొదిలేస్తే**
**ఈ విద్యా వ్యాపార వ్యవస్థలో**
**నెత్తురోడుతూ**
**యింకెందరు నిరుద్యోగ క్రీస్తులో**

నేటి నిరుద్యోగ వ్యవస్థకు సజీవ సాక్ష్యాలు. విద్యా వ్యవస్థ వ్యాపారమైన తర్వాత విద్యా విలువలు పూర్తిగా నశింపబడ్డాయి అనడానికి ఈ వాక్యాలను కోట్ చేయవచ్చు ఎవరైనా. ఈ కాలం పిల్లలకు పుస్తక జ్ఞానం తప్ప, లోక జ్ఞానం మరియు ప్రాపంచిక విషయాలపట్ల అవగాహన అంతంత మాత్రమే కలిగి ఉంటున్నారనేది నా అభిప్రాయం. అందుకే కేవలం పుస్తక జ్ఞానము మాత్రమే ఉపాధి కల్పించలేదు. ఇతర పరిజ్ఞానం కూడా అవసరానికి పనికి వస్తుందనేది ఇక్కడ ప్రస్తావించాల్సిన విషయం. పిల్లల్ని కేవలం పుస్తకాల పురుగులుగా తయారుచేసి సమాజానికి పనికిరాని వస్తువులుగా మిగల్చడం అనేది బాధాకల్గించే విషయమే. ఈ కాలపు చదువులు దేనికి ఉపయోగపడుతున్నాయనేది అసలైన ప్రశ్న. చదువుతున్న విద్యార్థి నిరంతర ప్రవాహం వలె చైతన్యశీలిగా ఉండాలి అలానే గోడకు కొట్టిన మేకులా కాకుండా సామాజిక స్పృహ, సామాజిక స్పందన కూడా కల్గి ఉండాలనేది నా అభిప్రాయం.

**ఓ ఆడదాని కళ్ళు తవ్వేశా**
**కన్నీటి శిథిలాలు బయల్పడ్డాయి**
**ఓ దౌర్భాగ్యుడి పొట్టలో ప్రవేశించా**
**పేగులు నాగుబాముల్లా బుసలు కొట్టాయి.**
**ఓ చిన్నారి హృదయాన్ని స్పృశించా**
**వాని తల్లి శిలావిగ్రహమే బ్రద్దలైంది**

ప్రస్తుత వర్తమాన సమాజానికి దర్పణం ఈ వాక్యాలు. ప్రస్తుతం దేశంలో నలుదిక్కులా మహిళలపై జరుగుతున్న లైంగికపరమైన హింస రోజురోజుకి మితిమీరిపోతుంది. స్త్రీని దేవతగా పూజించిన సంస్కృతి మనది. అలాంటి ఆచార సాంప్రదాయాలు పాటించే మన సంస్కృతిలో స్త్రీలను వేధించటం నిత్యం మనం చూస్తున్న తంతే. ఇక ప్రస్తుతం మనం డెబ్బై ఐదు సంవత్సరాల "ఆజాదికా అమృత్ మహోత్సవ్" ఉత్సవాలు జరుపుకుంటున్నామ్. ఈ డెబ్బై ఐదు సంవత్సరాలలో నిర్మూలించిన పేదరికపు శాతం ఎంత? ఇంకా మిగిలిన పేదవారి శాతం ఎంత అనేది నేటికీ ప్రామాణికమైన ఆధారాలు లేవు. అన్నపూర్ణగా పిలువబడుతున్న దేశంలో నేటికీ మూడు పూటలా తిండి దొరకని వారి శాతం సుమారు 12% మంది ఉన్నట్లు ఆర్థిక గణ%శీ%కాలు చెపుతున్నాయ్. వీరు ఎప్పుడు పేదరికపు జాబితా నుండి విముక్తిపొంది ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతారనేది ప్రశ్న!.

అలిశెట్టి ప్రభాకర్ ఎనభైలలోనే కవిత్వం వ్రాసినప్పటికి, అప్పటి పరిస్థితులు ఇప్పటి సామాజిక పరిస్థితులలో పెద్దగా మార్పులేనట్లుగానే భావించాలి. పాలకులు మారుతున్నా కొద్దిమంది జీవితాల్లో మార్పు పెద్దగా లేదనేది కాదనలేని వాస్తవం. ఇంతటి పదునైన భావజాలం కేవలం విప్లవ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, స్త్రీవాద సాహిత్యం, మైనార్టీవాద, దిగంబర సాహిత్యంలో మనం చూడవచ్చు. ఏ వాదాలకు, ఏ వివాదాలకు లొంగక తనదైన శైలిలో సాహిత్యాన్ని సుసంపన్నం చేసి నేటికి విమర్శకులకు, పరిశోధకులకు కొత్త ప్రశ్నలు వేస్తున్నాడు అలిశెట్టి ప్రభాకర్.

తనను వేధిస్తున్న క్షయ వ్యాధి శరీరాన్ని అగ్నిలా దహించి వేస్తున్నా తను "వేశ్య" గూర్చి వ్రాసిన మాటల్లో "తను పుండై మరొకరికి పండై" అన్నట్లుగా రోజురోజుకి శరీరంలో వ్యాపిస్తున్న క్షయవ్యాధి వల్ల ఆరోగ్యం క్షీణిస్తున్నా కవిత్వానికి పెద్దపీట వేసి "ఖడ్గం" లాంటి పదునైన ప్రశ్నలు పాలకులపై, సమాజంపై వేసి తాను మరణించి జనులకు కవిత్వమందించి చిరంజీవిగా అందరి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నాడు. జాషువా అన్నట్లుగా "సుకవి జీవించు ప్రజల నాలుకల యందు" నేటికీ కవిత్వ రూపంలో జీవించే ఉన్నాడు అలిశెట్టి ప్రభాకర్. తెలుగు సాహిత్య చరిత్రలో జయంతి మరియు వర్ధంతి ఒకే తేదీన జనవరి 12 ఉన్న వ్యక్తి బహుశా అలిశెట్టి ప్రభాకర్ ఒక్కడే కావచ్చు. "మరణం నా చివరి చరణం కాదు మనోహారాకాశంలో విలపించే చంద్రబింబం నా అశ్రుకణం కాదు. పీడుతుడే నా అస్త్రం - అణ్వాస్త్రం శత్రువు నా పాదధూళి". అనే వాక్యాల్లో శ్రీ శ్రీ, దాశరథి తరువాత పదునైన కవిత్వం ద్వారా సమాజాన్ని తట్టిలేపే సాహిత్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్.

(జనవరి 12 అలిశెట్టి ప్రభాకర్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా)



డాక్టర్ మహ్మద్ హసన్
సాహిత్య విమర్శకులు
9908059234

# యుయన్ ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాల నివేదిక 2024



ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామిక్ సిట్యుయేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ ( డబ్లు ఈ ఎస్ పి) 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతం నుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గుతుందని అంచనా వేసింది. సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం మరియు పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని తెలిపింది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7 శాతం నుండి 2024లో 3.9 శాతానికి మరింత తగ్గుతుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరల ఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి మరియు భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పడుతుంది అని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో, వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10 శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలైట్ చేసింది. జనవరి 2021 నుండి, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యుమిలేటివ్గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్-19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణనీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివేసింది. ముఖ్యంగా ఇది తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5 శాతం నుండి 2024లో 1.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం దాని ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారుల వ్యయం, అధిక వడ్డీ రేట్లుగా ఉండవచ్చు. దేశీయ మరియు అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7 శాతం వృద్ధిని అంచనా వేయడంతో మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2 శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్ మరియు జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయని తెలిపింది. ఆఫ్రికా వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5 శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవిచూశాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ లో 3.7 శాతం, 2023లో యూరోపియన్ యూనియన్లో 6 శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం మరియు వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమ పురోగతిని చూపుతున్నాయి. చైనా, బ్రెజిల్, టర్కియే మరియు రష్యా వంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగ అంతరాలు, అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచవ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే 2023లో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 47.2 శాతానికి తగ్గింది. అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనం ఉంది.అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ మరియు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి స్థిరమైన మరియు సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలు మూలధన విమానాలు మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణ భారాలు మరియు పెరుగుతున్న వడ్డీ రేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్ ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050 నాటికి నికర-సున్నా-ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతో లేదు.ప్రపంచ వాణిజ్య వృద్ధి 2023లో 0.6 శాతానికి బలహీనపడింది. 2024లో 2.4 శాతానికి పుంజుకుంది.వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు అంతరాయాలు మరియు మహమ్మారి యొక్క దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్య వృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాల వైపు మారడం కూడా వాణిజ్య గతిశీలతను ప్రభావితం చేసింది.

అ భి. వృ ద్ధి చెందుతున్న దేశాలు అధిక స్థాయి బాహ్య రుణాలు మరియు పెరుగుతున్న వడ్డీ రేట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరం చేస్తుంది.తక్కువ-ఆదాయ దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది.రుణ స్థాయిలు పెరగడం మరియు మారుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణ స్థిరత్వం ఒక క్లిష్టమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీ రేట్ల పెరుగుదల, ఫెడరల్ రిజర్వ్ మరియు యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంక్‌లు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ-డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణ పునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది. 1880 నుండి రికార్డు స్థాయిలో వేడిగా ఉండే వేసవితో సహా ప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు మరియు కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం మరియు జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థిక ప్రభావాలను కలిగి ఉంటాయి. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. ఉదాహరణకు, కొన్ని అంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపి లో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించకుండా ఉంటే 2100 నాటికి సగటు ప్రపంచ ఆదాయాలు 23 శాతం తక్కువగా ఉండవచ్చని ఇతర అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య, స్థిరమైన ఆర్థిక అభివృద్ధి మరియు తక్కువ మధ్య-ఆదాయ దేశాల రుణ స్థిరత్వ సవాళ్లను పరిష్కరించడం వంటి రంగాలలో బలోపేతం చేయబడిన ప్రపంచ సహకారం అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం.



జనక మోహన రావు దుంగ
యం.యస్సీ , బి.యడ్
అధ్యాపకుడు,ఆమదాలవలస
8247045230

# సంక్రాంతికి మహిళలకు ఉచిత ప్రయాణం అక్కడి వరకే ..



హైదరాబాద్ (జనంసాక్షి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉంది. ఏ పండుగకు వెళ్లని వారు తమ సొంత ఊళ్లకు వెళ్లి రెండు రోజులు కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు ఆసక్తిచూపుతారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉంది. ఏ పండుగకు వెళ్లని వారు తమ సొంత ఊళ్లకు వెళ్లి రెండు రోజులు కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు ఆసక్తిచూపుతారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఈ బస్సులను జనవరి 6 నుండి 15 వరకు హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అలాగే ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల కోసం పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు కూడా అధిక సంఖ్యలో సర్వీసులు నడపాలని ప్లాన్ చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెబుతూనే.. రాష్ట్ర సరిహద్దుల వరకు మాత్రమే ఈ సర్వీసులు వర్తిస్తాయని తెలిపారు. సంక్రాంతికి ప్రతి ఒక్కరినీ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఛార్జీల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా సాధారణ ఛార్జీలతో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని చెప్పారు. ఉప్పల్ క్రాస్ రోడ్, ఎల్‌బి నగర్, ఆరామ్‌ఘర్, కెపిహెచ్‌బి లలోప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి బస్ స్టాపుల్లో బస్సులు ఎక్కేందుకు వేచి ఉన్న ప్రయాణికుల కోసం టిఎస్ఆర్‌టిసి అధికారులు ప్రత్యేక శిబిరాలను కూడా ఏర్పాటు చేశారని వివరించారు. తాగునీరు, మొబైల్ బయో-టాయిలెట్లు అవసరమైన ప్రదేశాలలో ప్రయాణీకుల సౌకర్యం ఏర్పాటు చేశామని వాటిని వినియోగించుకోవాలని కోరారు. బస్‌భవన్, ఎంజీబీఎస్?లలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ల ద్వారా రద్దీ ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద టిఎస్ఆర్‌టిసి బస్సుల కోసం ప్రత్యేక లేన్‌లను ఏర్పాటు చేశారు. తద్వారా ప్రజలు తమ గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పేర్కొన్నారు. పౌరులు ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని, అధిక ఛార్జీలు చెల్లించి ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించవద్దని సజ్జనార్ ప్రజలను కోరారు.

# గొల్ల కురుమలకు గొర్లు రానట్టేనా..



- డిడి డబ్బులు అవసరమైతే తీసుకోండి అధికారులు
- డిడి డబ్బులు తీసుకుంటే గొర్లు వస్తాయా...?

**కొత్తగూడ జనవరి 6 జనంసాక్షి:** గత కెసిఆర్ ప్రభుత్వంలో మొదలుపెట్టిన గొర్ల పథకం మధ్యలోనే ఆగిపోయింది.ప్రభుత్వం మారడంతో గోర్లు వస్తాయా రావా అన్న సద్దిద్ధంలో గొల్ల కురుమలు. యాదవ రాజులు రాజులు కాలేరా...ఆగిపోయిన గోర్లు ఎప్పుడు వస్తాయి.అప్పులు తెచ్చి కట్టిన డీడీలకు మిత్తిలు లేనట్టేనా...ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే జిల్లా పాలన అధికారికి వినతి పత్రం రాసి గొర్ల కోసం కట్టిన 43750 రూపాయల డబ్బులు తీసుకోండి అంటున్న అధికారులు.డిడి డబ్బులు తిరిగి రావాలంటే బ్యాంకు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను పశు వుల డాక్టర్ ను సంప్రదించి అట్టి పత్రాలను ఇచ్చినట్లయితే కట్టిన డబ్బులు తిరిగి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.డబ్బులు తీసుకుంటే గొర్ల పథకం లేనట్టేనా అనే సందేహం గొల్ల కురుమల్లో నెలకుంది.

# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం

- సంపద సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం..
- పదేళ్లు బిఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపింది..
- ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం. బి ఆర్ ఎస్ కలలు కల్లలు చేస్తాం..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..



**మధిర ఆర్.సి జనవరి06 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం వర్గంలో శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ పరిశీలన చేసి వివరాలు అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బనిగండ్లపాడు ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం. సంపద సృష్టిస్తాం సృష్టించిన సంపద ప్రజలకు పంచుతా మన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సృష్టించిన సంపద దోపిడీ కాకుండా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను విశ్వసించి ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, దానికి ప్రతిఫలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమాణం శ్రీకారం చేసిన గంటలోపే అదే ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచాం అన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండని కోరుకుంటున్న ప్రతిపక్షాల కలలను నిజం కానివ్వమని బిఆర్ఎస్ కంటున్న కలలు కల్లలుగా నేమిగిలి పోతాయన్నారు.ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరి స్తున్నామని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని ప్రజల చేత వాతలు పెట్టుకొని అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకుల మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని వదిలి పెట్టకుండా ఉండకపోతే ఎలా? కాంగ్రెస్ చెప్పింది చేస్తుంది గతంలో ఇండ్ల స్థలాలు ఇచ్చామని ఇందిరమ్మ ఇల్లు కట్టించా మన్నారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదని, కొత్త ఇండ్లు నిర్మించలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పినట్టుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం ఐదు లక్షలు సాయం చేస్తుందన్నారు.రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంకొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బతుకులు మారుతాయని ప్రజలు కలలు కన్నారు. నీళ్లు నిధులు నియామకాలు ఆత్మగౌరవం ఇండ్లు ఇంటి స్థలాలు వస్తాయని ప్రజలు కన్న కలలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కల్లలుగా మార్చింది అని ఎద్దేవా చేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమిస్తాం అని, సంపాదన సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ మాట అని,ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆచరణ అన్నారు.ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్ర విడుదల చేసి ఆర్థిక పరిస్థితులను చెప్పా మన్నారు.ఈ సంవత్సరపు చివరి త్రైమాస్క నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత బిఆర్ఎస్ పాలకులు ఖర్చు పెట్టారనీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించినా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధిగమించి ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒకటో తారీకు నాడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్థత గత బిఆర్ఎస్ ప్రభుత్వనిదనీ ఎద్దేవా చేశారు.తెలంగాణ యువతకు అన్నటువంటి కలలను ఆశలను నిజం చేస్తాం స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తాం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తా మన్నారు.కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా? అన్నటువంటి బి ఆర్ ఎస్ కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజలు తీర్పు ఇచ్చారనీ,2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవు. అది తమ గొప్పతనమే అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టును అవుట్ డెడ్ టెక్నాలజీతో నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు భారంగా మార్చారనీ. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదనీ, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు ప్రారంభం కాకుండా కరెంటును అప్పటి పాలకులు ఎక్కడి నుంచి తెచ్చారు? అని ప్రశ్నించారు విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వ మోపినప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తామనీ, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి పై అధ్యాయం చేపట్టి నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మనది ప్రజలందరికీ ఈ ప్రభుత్వంలో మనందరం వాటాదారులమే రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతాం ఆదాయం సృష్టిస్తాం వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన లక్ష్యం అన్నారు.ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతా విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తాం అని తెలిపారు.మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామనీ, ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తాం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి, గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.గ్రామంలో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని, సిబ్బందిని నియమిస్తాం అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు చేపట్టడానికి ఓటు వేసి గెలిపించిన మదిన నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీస్సులకు కృతజ్ఞుడినని,మధిర నియోజకవర్గం ప్రజలు కోరుకున్నట్టుగానే ఈ రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాలు కాపాడడం కోసం పని చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటా..!

## అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు

**చంద్రుగొండ, జనవరి 6 (జనంసాక్షి ):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని అండగా ఉంటానని అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన మండల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోనూ బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు కనబడుతున్నాయని, అతి తక్కువ సమయంలోనే నియోజకవర్గ రూపురేఖలు మార్చిన ఘనత తమదేనన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, గెలుపు ఓటములు సహజమని ప్రతిపక్షంలోనూ ప్రజల పక్షాన పోరాడడంలో ప్రతి ఒక్క నాయకుడు ముందు ఉండాలన్నారు. రానున్న పార్లమెంట్, పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సూర్యప్రకాష్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లు (బాబు ) జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, తిప్పనపల్లి ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, నల్లమోతు వెంకటనారాయణ, ఉన్నం నాగరాజు, బెండల పాడు సర్పంచ్‌పూసంవెంకటేశ్వర్లు,మద్దిరాలపిచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి. వవా నల్గొండకు రాక

## ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నల్గొండ బ్యూరో, జనవరి 6(జనంసాక్షి):** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారికత మంత్రిత్వ శాఖ సంబంధించిన జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు పి.పి.వవా నిర్వహించే సమావేశాలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు.శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ కు సంబంధించి సఫాయి కర్మచారిల జాతీయ కమిషన్, సభ్యులు డాక్టర్ పి.పి. వవా నేడు జిల్లాకు రానున్నారని,ఆయన పర్యటనకు ప్రోటో కాల్ ప్రాకారం ఏర్పాట్లు చేయాలని నల్లగొండ ఆర్డిఓ ను ఆదేశించారు. కమిషన్ సభ్యులు 8వ తేదీన మొదటగా అన్ని మున్సిపాలిటీల సమావేశం నిర్వహిస్తున్న అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కమిషన్ సభ్యుల పర్యటన దృష్ట సమావేశానికి పూర్తి నివేదికలతో మున్సిపల్ కమిషనర్లు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో జిల్లా అధికారులు అంతా పూర్తిస్థాయి నివేదికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కమిషన్ సభ్యుల పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసే సమావేశాలకు విధిగా ఎవరెవరు హాజరుకావాల్లో వారికి తగు సమాచారం అందించాలని ఆయన అధికారులను కోరారు. కమిషన్ సభ్యుల పర్యటన విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డేటా నమోదు సక్రమంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల డేటా నమోదు సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపాలిటీలో చేపట్టిన డేటా నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 100 టీమ్స్, నాలుగు నియోజక వర్గాలలో 389 టీమ్స్ లను ఏర్పాటు చేసి, ఆయా కేంద్రాలలో ప్రజాపాలనలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప్రత్యేక అధికారుల సమక్షంలో నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా డేటా నమోదు చేపడుతున్నట్లు తెలిపారు.మొదటి రోజు సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గాల వారీగా 23 మండలాల్లో గల జీపీల వార్డుల వారీగా తొలి రోజు 17661, మున్సిపాలిటీలలోని వార్డుల వారీగా 5597, మొత్తం 23258 దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో సురేష్ కుమార్, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, మెప్మా పిడి రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు



**కూసుమంచి, జనవరి 6 (జనంసాక్షి)** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా.. ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజక వర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, బైరు హరినాథ్ బాబు, సర్పంచ్ లు గోనె భుజంగ రెడ్డి, శివా రెడ్డి, కె.వి. చారి, మద్ది కిషోర్ రెడ్డి , అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్ర శేఖర్, సుదాగని ఉపేందర్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంక టరెడ్డి, జూకూరి గోపాల్ రావు, కొంగర జ్యోతిర్మయి, ఉమ్మినేని కృష్ణ, యడవల్లి ముత్తయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, హఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి , బారి వీరభద్రం, మదాసు ఉపేందర్, ఇందుర్తి వెంకట్ రెడ్డి , లెనిన్ , సర్పంచ్ ఖాదర్ బాబా, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవింద రావు, శాఖమూరి రమేష్, కుక్కల హనుమంత రావు, వెన్న పూసల సీతా రాములు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం జన్ మన్ కార్యక్రమం ద్వారా ఆదివాసీ చెంచు గ్రామాలకు మౌలిక వసతులు

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్





**నల్గొండ బ్యూరో, జనవరి 6(జనంసాక్షి) :** ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధి చేయనున్నట్లు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన అవగాహన కలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎంజన్మన్ ) కు 15 నవంబర్ 2023 న ప్రధాన మంత్రి ప్రారంభించారని తెలిపారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తోపాటు 8 అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాలు అమలు చేస్తాయని ఆయన వివరించారు. ఈ పథకం ఆర్థిక సంవత్సరం 2023-24 నుండి 2025-26 వరకు అమలు చేయబడుతుందన్నారు. 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పెద్దవూర, చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగోమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం అమలులో భాగంగా పక్కా గృహాల మంజూరు, అనుసంధాన రోడ్లు, కుళాయి నీటి సరఫరా, హాస్టళ్ల నిర్మాణం, వృత్తి విద్యా నైపుణ్యాభివృద్ధి, సంచార మెడికల్ వైద్య సేవలు, అందరికీ పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, ఉన్నత జీవన ప్రమాణాలు, సుదూర మారు మూల ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించడం, మొదలగునవి ఆదివాసీ, చెంచు, మొదలగు వారికి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా పీఎం - జన్ మన్ కింద ఆదివాసీ లకు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్, జన్ దన్ బ్యాంకు అకౌంట్, మొదలగునవి వారి చేత ధరకాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి వి టీ జి లను జియో ట్యగింగ్ చేయాలన్నారు. ఆదివాసీ లకు కిసాన్ క్రెడిట్, పిఎం క్రెడిట్, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, మొదలగు వాటిని ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 07 జనవరి 2024



## ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రతను పాటించాలన్నారు. స్టాఫ్ నర్సుల పనితీరు మరింత మెరుగు పడాలన్నారు.కొత్త వైద్యుల నియామకం ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. కోస్గి ఆస్పత్రికి పరికరాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అర్ఎంఓ పావని తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ జనవరి 06 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమమును ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నర్వ మండలంలోని కొత్తపల్లి రాంపూర్ గ్రామాలలో అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో భాగంగా 6 గ్యారంటీల పథకాలను లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు ప్రజా పాలనలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు అన్నారు ప్రజలు ఎలాంటి ఆపవాలకు గురి కాకుండా ఈ సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కుమార్ లింగంపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన అభయహస్తం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### తాటికుంట మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి

**మల్దకల్, జనవరి 06 (జనం సాక్షి)**
మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా మున్సిపల్ అధికారులు లబ్ధిదారులకు లాంఛనంగా దరఖాస్తులను అందజేసి,ప్రతి ఒక్కరూ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన రేషన్ కార్డ్,ఫించన్,గృహ లక్ష్మి, మహాలక్ష్మి, చేయూత వంటి పథకాల కోసం అప్లై చేసుకొని రశీదును జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. లబ్ధిదారులు దరఖాస్తు ఫారంలో వివరాలు నింపడంతో పాటు రేషన్ కార్డు,ఆధార్ కార్డు జిరాక్స్ జతచేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, సర్పంచ్ అంజి, ఎంపీఓ, ప్రవీణ్ కుమార్, బానుప్రకాష్ రెడీ,నాయకులు వార్డు మెంబర్లు రాజు రమేష్, రాములు,నాయక్ మధు,కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ గ్రామాల పంచాయితీ సెక్రటరీలు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# వనపర్తిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- సబ్సిడీ గొర్రెల కొరకు కట్టిన డబ్బులకు దరఖాస్తు పెట్టుకుంటే తిరిగి ఇచ్చేస్తారు
- ఆత్మగౌరవం కొరకు పార్టీ వీడిన కాబట్టి ఎవరి ఆత్మగౌరవం దెబ్బ తినకుండా చూస్తా
- శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో జనవరి 06 (జనంసాక్షి)**
రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సి పాలిటీగా తీర్చిదిద్దుతామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్య క్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజైన శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని 8వ వార్డు శ్రీనివాసపురంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసి వనపర్తి మున్సిపాలిటీ నీ తెలంగాణ రాష్ట్రంలో నే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దదా మని అందుకు అందరూ వార్డు కౌన్సిలర్లు కలిసి రావాలని సూచించారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని అంతా అభివృద్ధి చేసేశామనీ ప్రకటించారు. కానీ ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం పెట్టీ దరఖాస్తులు స్వీకరించగా ఇప్పటి వరకు దాదాపు 17వేల దర ఖాస్తులు వ చ్చాయని దీని బట్టి గత ప్రభుత్వ పనితీరును అంచనా వేయవచ్చు అన్నారు. శ్రీనివాసపురంలో తన ఇల్లు ఉందని అందువల్ల స్వంత ఊరుగా భావించి ఇక్కడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. వార్డు కౌన్సిలర్ వార్డు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగ వాటి పై స్పందించారు. రోడ్డు విస్తరణ, డబుల్ బెడ్ రూం ఇల్లు, డ్రైనేజీ సమస్య, స్మశాన వాటిక తదితర సమస్యలు ఏమున్నాయో పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డిని ఆదేశించారు.గత ప్రభుత్వం లో సబ్సిడీ గొర్రెల కొరకు డబ్బులు కట్టి ఇప్పటి వరకు గొర్రెలు మం జూరు కానీ వారి సమస్యపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో గొర్రెల పథకం లేనందున డబ్బులు కట్టిన వారు దరఖాస్తు ఇస్తే కట్టిన డబ్బులు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో వనపర్తి జిల్లాకు మంజూరు చేసిన నిధులపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడటం జరిగిందని నిధులు యదావిధిగా మంజూరు చేసేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. భారాస లో పని చేసిన తాను ఆత్మగౌరవం కొరకు పార్టీని వీడానని అందువల్ల ఎవరి ఆత్తగౌరవం దెబ్బతినకుం డా అందర్నీ సమానంగా చూస్తానని తెలియజేశారు. ప్రోటోకాల్ అనేది తప్పకుండా పాటిస్తామని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను ప్రజా పాలనకు ఆహ్వానించవద్దని నేను ఏ అధికారికి చెప్పలేదని వివరించారు.సి.యం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు ప్రజల వద్దకే వెళ్లి ఇస్తామని తెలియజేశారు. ప్రజా పాలన కార్యక్రమానికి అధికారికంగా ఈరోజు చివరి తేదీ అయినప్పటికీ నీ ఇంకా ఇవ్వని వారు ఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అయిదు గ్యారంటీలు కాకుండా ఏ ఇతర సమస్య ఉన్నా తెల్ల పేపర్ పై దరఖాస్తు రాసి ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజాపాలన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆహ్వానించ లేదని అందుకే రాలేదన్నారు. ఇప్పుడు 8వ వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ పిలవడం వల్ల కార్యక్ర మానికి హాజరు కావడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో వివక్ష లేకుండా అభివృద్ధి చేసుకుందా మని, తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం రద్దు చేసినందున అప్పటి లబ్దిదారులు, దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలని శాసన సభ్యులను కోరారు. అదేవిధంగా గొర్రెల యూనిట్లకు డిడిలు కట్టిన వారికి తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సి పాలిటీకి గత ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల నిధులను యదావిధిగా మంజురు చేయించి పట్టణ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఎంపిపి కిచ్చా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజాపాలన తీసుకురావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ ఇతర కౌన్సిలర్లు, జయసుధ, బండారు రాధాకృష్ణ, చిర్ల సత్యం సాగర్, లక్ష్మి, కైరున్ షఫీ, నాగన్న యాదవ్, లక్ష్మి నారాయణ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, మాజీ సర్పంచి రాములు తదితరులు పాల్గొని మాట్లాడారు.



## సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

### ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డీ

**కల్వకుర్తి జనం సాక్షి:**
సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని తాము సంపాదించిన సంపదలో కొంత భాగం సామాజిక సేవకు ఉపయోగించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పా ల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడారు. తన విజయానికి సంపూర్ణ సహకారం అందజేసిన ఆర్యవైశ్యులందరికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనం తరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని పూలమాలలు శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివ జగదీశ్వర్, పిఆర్ఓ మిర్యాల రాజయ్య, జిల్లా మహా సభ రాజకీయం కమిటీ చైర్మన్ వాస శేఖర్, దాచేపల్లి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి గంప శ్రీనివాస్, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వాసవి క్లబ్ అధ్యక్షులు చిదర శ్రీనివాస్, అవోపా అధ్యక్షులు సతీష్ గుప్తా, మండల కౌన్సిలర్ సతీష్, షాన్వాస్ ఖాన్, పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెలరోజులలో రెండు గ్యారెంటీలు అమలు..!

- త్వరలో మరిన్ని పథకాల అమలు
- ప్రతి నాలుగు నెలలకు ప్రజాపాలన కార్యక్రమం..
- హుస్నాబాద్ నుండి ఏ ప్రాంతానికైనా బస్ సౌకర్యం
- నెలరోజుల ప్రభుత్వాన్ని 420 అనీ విమర్శించడం తగదు...
- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్ రూరల్ జనవరి 06(జనం సాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని,ప్రజల నుండి ప్రభుత్వ గ్యారంటీ పథకాలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే ఎమ్మెల్యేగా ఎంపికై పార్టీ ఆదేశాలతో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించానన్నారు. ఢిల్లీకి రాజైన తల్లికి బిడ్డ లాగే నేను మీ మనిషిని మీకు ఏ సమస్య ఎదురైనా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కరించే బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే క్యాబినెట్లో గ్యారెంటీలపై చర్చ జరిగిందని తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారెంటీ లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. డిసెంబర్ 28 నుండి ప్రజా పాలన కార్యక్రమ ంలో ద్వారా ప్రభుత్వ గ్యారంటీలపై దరఖాస్తులను స్వీకరిస్తున్నామనీ నేటితో దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుందనీ చెప్పారు.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇంటికి దరఖాస్తులను అందజేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 85 వేల అప్లికేషన్లను స్వీకరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎన్ని అప్పులు మిగిల్చినా కూడా ప్రజలకు మంచి చేయాలని దృఢ నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనీ, ప్రభుత్వం వచ్చి నెల రోజులలోనే 420 అని విమర్శించడం తగదనీ అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్దానంలో భాగంగా హైదరాబాదులో ధర్నా చౌక్‌ను ప్రారంభించామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా అవసరమైన రిపేర్లు పూర్తి చేసి అందిస్తాము. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే ముస్తాబాద్ మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. సిడిఎంఏ బృందం నిన్ననే హుస్నాబాద్‌కు వచ్చి పరిశీలించింది. సమాజానికి ఉపయోగపడే పనిచేసిన గౌరవెల్లి నిర్వాసితులతో దురుసుగా ప్రవర్తించకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రవర్తించి సమస్య పరిష్కరిస్తాం. ఈ మధ్యనే రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. ఇంకా 2000 ఎకరాల భూసేకరణ చేసి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మిస్తాము.దేవాదుల, శ్రీరామ్ సాగర్, వరద కాలువ ఫేస్ 2 ద్వారా నీళ్లు వచ్చేలా చర్యలు చేపడతాం. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రిగా ఉన్నాను. హైదరాబాదులో 150 డివిజన్లో మరియు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది.మున్సిపల్ పట్నంలోని హమాలీలకు హెల్త్ ప్రొఫైల్ టెస్ట్ చేపించే అవసరమైన వైద్య సేవలు అందిస్తాం.నిమ్స్ ఎం.ఎన్.జె తదితర ఆస్పత్రులలో వైద్య సేవల కోసం వస్తే ఒక ప్రత్యేక వ్యక్తిని అందుబాటులో ఉంచి ప్రత్యేకమైన వైద్య సేవలు రాజకీయాలకతీతంగా ఈ ప్రాంతం వారికి చేయిస్తా. విద్యా, వైద్యం, గృహవసతి, ఉద్యోగులు, సామాన్య ప్రజలు, రైతుల తదితరులు అందరి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నుండి ఏ ప్రాంతానికైనా బస్ సౌకర్యం కావాలనిపిస్తే నాకు చెప్పండి. ఏర్పాటు చేస్తా.హుస్నాబాద్ బస్ డిపోను బలోపేతం చేస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎక్కడికి వెళ్లిన గౌరవం పెరిగేలా హుస్నాబాద్ ప్రజల ఇమేజ్ ని పెంచుతానని అన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ షాలేం, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ ఐలేని అనిత, ఏసీపీ సతీష్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం
- ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవవచ్చు
- అక్రమాలకు పాల్పడే వారు మానుకోవాలి



**మెదక్ బ్యూరో జనవరి 6 జనం సాక్షి**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్పీగా వచ్చిన డాక్టర్ బి .బాలస్వామిని జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ .ఎస్.మహేందర్ పుష్ప గుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు అనంతరం గౌరవ వందనం స్వీకరించి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడమైనది. 2018 ఐపీఎస్ బ్యాచ్‌కి చెందిన డాక్టర్ .బి.బాలస్వామి కాగజ్ నగర్‌లో ఇన్చార్జి ఎస్‌డిపిఓగా పనిచేసి అక్కడ నుండి 20.11.2021లో మెదక్ జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్‌గా పనిచేసి ఇక్కడ నుండి రాచకొండ కమిషనరేట్‌లో ఎస్‌బి డిసిపిగా పని చేసి అక్కడ నుండి సౌత్ వెస్ట్ జోన్ హైదరబాద్ సిటి డిసిపిగా పనిచేశారు. ప్రస్తుతం మెదక్ జిల్లా ఎస్పిగా పదవి భాద్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లాకు వచ్చిన నూతన ఎస్పి డాక్టర్ శ్రీ.బి.బాలస్వామి మెదక్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీ.ఫణీంద్ర తూప్రాన్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీ.యాదగిరి రెడ్డి ,డి.సి.ఆర్.బి డిఎస్పి,శ్రీ.శ్రీనివాస్ రెడ్డి ,సైబర్ సెల్ డిఎస్పి ఎస్ఆర్.సుభాష్ చంద్ర భోస్ ,ఏ.ఆర్ డిఎస్పి ఎస్ఆర్.రంగ నాయక్, జిల్లా సిఐలు మరియు ఆర్ఐలు, ఎస్ఐలు ఏఆర్ ఎస్ఐలు డి.పి.ఓ సిబ్బంది కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డాక్టర్ .బి.బాలస్వామి . మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ప్రజల సేవ కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చనని అన్నారు. అలాగే జిల్లాలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మానుకోవాలని లేదంటే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని ప్రజా శాంతికి ఎవరైనా భంగం కలిగించాలని చూస్తే ఉరుకునేది లేదని జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలు మొదలైన వాటి పై ప్రత్యేక దృష్టి పెడతామని తరచుగా నేరాలు చేసే వారు తమ పద్ధతి మానుకుని సమాజంలో మంచిగా బతకాలని అలాగే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు/ ఫిర్యాదులు/ సమాచారం/ సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో ముందుండాలని ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం కలిగేలా విదులు నిర్వహించాలని బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# డబుల్ బెడ్ రూం పట్టా దారులకు ఇండ్లు పూర్తి చేసి ఇవ్వండి..

- బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ డిమాండ్.!
- హుస్నాబాద్ ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్ రూరల్ జనవరి 06(జనం సాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలోని గత ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాదారులకు అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో గత ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లు అసంపూర్తిగా ఉండి, దాంట్లో 4 బ్లాక్ లో ఫ్లోరింగ్, కిటికీలు, బాత్ రూంలు, డోర్లు, కరెంట్, నీళ్ల వసతి, ఇలా అనేక సౌకర్యాలు లేక, దాదాపు 100 కుటుంబాలకు కేటాయించిన ఇండ్ల లబ్దిదారులు కిరాయి ఇంట్లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే నిర్లక్ష్యం, అసమర్థత వల్ల అరకొరగా ఎన్నికల వేల లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి, మభ్యపెట్టి ఓట్లు దండుకోనే ప్రయత్నం చేశారు, తప్పా సమస్యల పరిష్కారం చేయలేదని విమర్శించారు. సమస్యల నిలయంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిస్థితి నెలకొందని, దాంట్లో నివసించే వారికి కనీస సౌకర్యాలు లేకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, డబుల్ బెడ్ రూం ఇండ్లలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో పట్టాదారులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు తగరం లక్ష్మణ్, గాదాసు రాంప్రసాద్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు వేల్పుల నాగార్జున్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, బూత్ అధ్యక్షులు పెందోట భూశంకరాచారీ, వెల్దండి లక్ష్మయ్య, బీజేపీ నాయకులు పచ్చిమట్ల శ్రీధర్, వొద్దురాల అశోక్ పాల్గొన్నారు.

## మేడారం రహదారుల మరమ్మతుల పనులను పరిశీలించిన మంత్రి దనసరి సీతక్క

రహదారుల విషయం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి

సరిగ్గా పనిచేయని అధికారులు ఇంటికి వెళ్లాల్సిందే అని సూచించిన మంత్రి



**ములుగు ప్రతినిధి, జనవరి 06 (జనంసాక్షి):**
రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారం చేరుకునే రహదారులను శనివారం పరిశీలించారు.గోవిందరావుపేట మండలం పసర గ్రామ సమీపంలోనీ గుండ్ల వాగు వంతెనను మంత్రి పరిశీలించారు.అనంతరం పసర,దయ్యల వాగు సమీపం లో వర్షాల వల్ల దెబ్బతిన్న పసర మేడారం రహదారి నీ పరిశీలించారు.మేడారం జాతరకు వచ్చే భక్తులకు రహదారుల విషయం లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.జాతర పనుల విషయం లో ఎవరు పనిచేయక పోయినా, పనుల విషయం లో నాణ్యత లోపించిన అధికారులను ఇంటికి పంపించడమే జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం వెంగలపూర్, ఎలుబాక సమీపంలోని పార్కింగ్ స్థలాలను జంపన్న వాగు,ఉరట్టం వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో జంపన్న వాగు కోతకు గురవ్వడం వల్ల ఉరట్టం గ్రామానికి ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి అడ్డుగా కరకట్ట నిర్మించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్,ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్,అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) శ్రీజ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్,ఆర్డీఓ కే.సత్యపాల్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా కృషి చేస్తా

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హామీ

ములుగులో ప్రెస్ క్లబ్ నూతన భవనానికి భూమి పూజ



**ములుగు ప్రతినిధి,జనవరి 07 (జనంసాక్షి):**
జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణం నిమిత్తం అధికారులు ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మంత్రి సీతక్కకు వేద పండితుడు కొలనుపాక సదాశివుడు జర్నలిస్టుల తో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మంత్రి సీతక్క ప్రెస్ క్లబ్ నూతన భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సీతక్క జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు జర్నలిస్టులే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులని అన్నారు. అలాంటి జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా కృషి చేస్తానని ఆమె అన్నారు.ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అందులో భాగంగానే ముందుగా ములుగులో ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణం నిమిత్తం భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. తొరలోనే పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. కాగా,జర్నలిస్టులంతా మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించడంతోపాటు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐటీడీఏ పీవో అంకిత్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ,ఎఇ,ఆర్డీవో సత్యపాల్,డిపిఆర్ఓ రఫిక్,కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, బాణోత్ రవిచందర్ తో పాటు జర్నలిస్టులు, ఎండి షఫీ అహ్మద్,బేతి సతీష్,జాలిగం శ్రీనివాస్,పిట్టల మధుసూదన్, దూడబోయిన రాకేష్,గంపల శివ,సుంకరి సంపత్,భూక్య సునీల్,ఒద్దుల మురళి ,మాట్ల సంపత్,జినుకల ప్రభాకర్, కొండం రవీందర్ రెడ్డి,ఆలుగొండ రమేష్, ఎండి జలీల్ ,గోల్కొండ రాజు, చుంచు రమేష్ ,కేతురు బిక్షపతి,సృజన్, సుమన్ ,రాజ వర్ధన్ ,రఫీ,చుంచు రవి, కొండి మహిపాల్, శ్రీధర్, అరవింద్,రంజిత్, నగేష్ ,బద్రి ,కొమురయ్య,శంకర్, రఘువీర్ ,రాజు, యుగేందర్,రాజేందర్,రవి రాజా ,శివ ,రాము,మహేందర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తెలంగాణ మంత్రులు స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శ్రీనివాస్



**భైంసా జనవరి 06 జనంసాక్షి**
నిర్మల్ జిల్లా ముధోల్ నియోజక వర్గం భైంసా పట్టణానికి చెందిన ఉద్యమ కారుడు తెలంగాణ శ్రీనివాస్ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరం-ావు నీ కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది మా నియోజకవర్గ అభి వృద్ధికి పాటుపడాలని కోరడం జరిగింది.

# మేడారం మ్యూజియం జాతర వరకు సుందరికరించాలి..

- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- హరిత హెూటల్ మరమ్మతులను పనులను వెంటనే ప్రారంభించాలి
- విఐపి,వివిఐపిలు వచ్చే రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలి





**ములుగు ప్రతినిధి, జనవరి 07 (జనంసాక్షి):**
గిరిజన సంప్రదాయాలు సంస్కృతి అలాగే శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల జీవిత చరిత్ర తెలియజేయడం లో మ్యూజియం కీలక పోషిస్తుందనీ మంత్రి తెలిపారు.శనివారం మేడారం లోని ట్రైబల్ మ్యూజియాన్ని మంత్రి అనసూయ సీతక్క పరిశీలించారు.జాతర సమయంలో ఎక్కువ మంది భక్తులు వస్తు ఉంటారు వారిలో చాలా మంది మ్యూజియం చూడటానికి వస్తారు కాబట్టి మ్యూజియం సుందరీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని మంత్రి సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం విఐపి,వివిఐపి లు వచ్చే రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలనీ అధికారులును అదేశించారు . అనంతరం ఆర్టీసీ బస్సులు స్టాండ్ ఏర్పాటు పనులను కూడా పరిశీలించారు.మేడారం లోని హరిత హెూటల్ వర్షాల కారణంగా వచ్చిన వరదల ప్రభావ వల్ల పూర్తిగా దెబ్బతిన్న హరిత హెూటల్ పరిస్థితిని మంత్రి పరిశీలించారు. జాతర సమీపిస్తున్నా నేపథ్యంలో లో హరిత హెూటల్ మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని మంత్రి అన్నారు.హెూటల్ మరమ్మతులు ప్రభుత్వం 85లక్షల రూపాయలు మంజూరు చేసిందని సంబంధిత కాంట్రాక్టర్ వెంటనే పనులను ప్రారంభించి జాతర సమయంలో లో అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శబరిష్,ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వేణు గోపాల్,ఓస్డి అశోక్ కుమార్, ఏఎస్పీ సంకిర్త్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలకు జీవం పోయాలి

- చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, జనవరి 06 (జనంసాక్షి):**
దేశంలోనే గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉందని, క్రీడలను నిర్లక్ష్యం చేయరాదని, క్రీడలకు జీవం పోయాల్సిన అవసరం ఉన్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని నారా బోయిన గూడెంలో శనివారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆర్. వెంకట్ రెడ్డి సహకారంతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించి క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడారు. అనంతరం సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కునుసోత్ ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో క్రీడలకు మంచి గుర్తింపు ఉందన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. శారీర దారుణ్యానికి, ఐక్యమత్యానికి క్రీడలు ఎంతగానో ఉపయో గపడతాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడలతో పాటు రాజకీయ రంగాల్లో రాణించాలని, చదువుతో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, క్రీడా కారులు ప్రశాంతమైన వాతా వరణంలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా సమన్వయంతో క్రీడల్లో భాగస్వాములు కావాలని, నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఓటములను విజయంగా స్వీకరించాలని, క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరుచు కోవాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తు న్నాయని, దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం లో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల అండదండ లతో అందరి సహకారంతో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, సహకరించిన ప్రజలందరికీ అండగా అందుబాటులో ఉంటా నని తెలిపారు. ఎవరికి ఏ సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, నాయకులు చిక్కుడు ప్రభాకర్, కోలా వేణు, సమ్మయ్య, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ గుగ్గిళ్ళ ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, వావిలాల మాజీ సర్పంచ్ సూదగాని రవి, మాజీ ప్రధానోపాధ్యా యులు దొంగరి సోమయ్య, రాష్ట్ర గిరిజన నాయకులు మాలోత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిని మేడారం జాతర నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ భావేష్ మిశ్రా



**చిట్యాల జనవరి 6 (జనంసాక్షి):**
మినీ మేడారం జాతరలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహణ ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని వెంచరామి శివారులో పూరెడు గుట్ట వద్ద జరిగే మిని మేడారం జాతర ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఫిబ్రవరి 16 నుంచి 24 వరకు పూరేడు గుట్ట వద్ద జరిగే మినీ మేడారం జాతర నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో జాతర నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసి మంత్రి సమక్షంలో సమావేశం నిర్వహిస్తాం.5 రోజులపాటు జరిగే జాతరలో దాదాపు 2 లక్షలకు పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, అటవీ ప్రాంతంలో ఉన్నందున అవసరమైన మేర తాత్కాలిక మట్టి రోడ్లు ఏర్పాటు చేస్తామని, రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ ట్యాంకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన మేర నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని, జాతరకు వచ్చే భక్తులకు అనంతరం బట్టలు మార్చుకునే గదులు, టాయిలెట్లు , మరుగుదొడ్ల తాత్కాలికంగా ఏర్పాటు చేసే అంశం పై అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసుకుని వాటి ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు.అనంతరం భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చిట్యాల మండలంలోని పెంచరామి శివారులో పూరేడు గుట్ట వద్ద పురాతన కాలం దాదాపు 100 సంవత్సరాల నుంచి జాతర నిర్వహిస్తున్నామని, అటవీ ప్రాంతం ఉన్నందున ప్రాచుర్యం రాలేదని అన్నారు.భూపాల్ పల్లి నియోజకవర్గంలో అతిపెద్ద జాతర మినీ మేడారం గా నిర్వహిస్తామని దీనికి ప్రభుత్వం తరపున అవసరమైన రోడ్లు విద్యుత్ సౌకర్యం , టాయిలెట్ల ఏర్పాటు, భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ లో ఏర్పాటు, తాగునీటి సౌకర్యం మొదలగు అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి మాసంలో జరిగే మిని మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున రావాలని , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రభుత్వం తరపున సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ కచ్చు మల్లేష్, ఎమ్మార్వో సుమన్, ఎంపిడిఓ రామయ్య, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు మధువంశీకృష్ణ , మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మూల శంకర్ గౌడ్, రాజ కొమురు,స్థానిక ప్రజలు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూంల పేరుతో నిధులు వృధా

- ప్రజల కోసమా పశువుల కోసమా
- ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపం
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, జనవరి 6 (జనంసాక్షి):**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో గత పాలకులు నిధులను వృధాగ దుర్వినియోగం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి ఆరోపించారు. మండలంలోని నారా బోయిన గూడెంలో గత పాలకులు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పేద ప్రజల కోసం నిర్మించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపం ఉందని తెలిపారు. ఇండ్లు పూర్తికాకముందే కరెంటు మీటర్లు బిగించారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించారని, అధికారుల పర్యవేక్షణ కొరబడిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది ప్రజల కోసమా పశువుల కోసమా అని ప్రశ్నించారు. ఇళ్లను పూర్తి చేయకుండానే అసంపూర్తిగా మిగిల్చారని, గేదెలకు, పశువులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఇంటి పై కప్పుకు పేపర్ కనిపిస్తుందని, ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ఎంత ఉందో అర్థం అవుతుందని అన్నారు. పేదల సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఇండ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించ లేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలపై ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి, పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచ్ సూదగాని రవి, మాజీ ప్రధానోపాధ్యాయులు దొంగరి సోమయ్య, గాదెపాక భాస్కర్, కోలా వేణు, చిక్కుడు ప్రభాకర్, సమ్మయ్య, ఆదినారాయణ, భాస్కర్, గడ్డం యాకసోమయ్య, గుగులోత్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నిర్దిష్ట గడువులో దరఖాస్తుల నమోదు పూర్తి కావాలి

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష
- ఈ నెల 17 లోగా దరఖాస్తుల ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశం

**వరంగల్ ఈస్ట్, జనవరి 06 (జనంసాక్షి):**
నిర్దిష్ట గడువులో దరఖాస్తుల నమోదు పూర్తి కావాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల నమోదుపై అధికారులు సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశం మేరకు ఈనెల 17లోగా ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ఎంట్రీ పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు ఆఫీసర్లు నిబద్ధతతో వ్యవహరించాలని,కేవలం వారం రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని,ప్రతి వార్డు నుండి 4 వేల కంటే మించి దరఖాస్తులు వచ్చే అవకాశం లేదని, నమోదు చేసే దరఖాస్తులకు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక నంబర్ జారీ చేయడం జరుగుతుందని కావున ఆపరేటర్లు ఇట్టి అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రోజు వారి నమోదు సమాచారం అందజేయాలని,డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అందజేసే దరఖాస్తు ల సమాచారం వార్డు ఆఫీసర్ లు నమోదు చేసుకొని అందజేయాలని,సూపర్ వైజర్ లు ఉన్నతాధికారులు సమాచార నమోదును ఎప్పటికపుడు పరిశీలించి డేటా నమోదులో తప్పు కు లేకుండా వివరాలు పక్కాగా నమోదు జరిగేలా చూడాలని, బల్దియా పరిధి కి సంబందించి వరంగల్ జిల్లా నుండి ఎక్కువ అప్లికేషన్ లు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక శ్రద్ద వహించాలని నమోదు కు సంబంధించి వాట్స్ ఆప్ గ్రూప్ తయారు చేయాలని ఐ టి మేనేజర్ ను ఆదేశించారు. దరఖాస్తు దారులు వ్యయ ప్రయాసలకు ఓర్చి దరఖాస్తులు సమర్పించారని, డేటా నమోదు అనేది అత్యంత ప్రాధాన్యత గా చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమీషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమం లో అదనపు కమీషనర్లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్,ఎస్ ఈ లు కృష్ణ రావు, ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి,బయలజిస్ట్ మాధవ రెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్,హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పార్టీలకు అతీతంగా పథకాల వర్తింపు

- నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసమే ప్రజా పాలన
- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 06 (జనంసాక్షి):**
ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు పార్టీలకతీతంగా వర్తిస్తుందని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం పెంబి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించిన ఆయన దాలారీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అధికారులు స్వచ్ఛందంగా పనిచేయాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచన ప్రాయంగా చెప్పారు. నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసమే గ్రామ పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా పథకాల వర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అక్రమ ఇసుక దందాకు కళ్లెం వేయాలని అక్రమ ఇసుకను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే కు పెంబి గ్రామస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈజీఎస్ నిధులతో కాలువ నిర్మాణం

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 06 (జనంసాక్షి):**
కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామ శివారులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన కాలువ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈజీఎస్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ పీడీ విజయలక్ష్మి, కడెం ఎంపీపీ అలెగ్జాండర్ లతో పాటు మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని ఆలయాలకు పూర్వవైభవం తెస్తాం!

- నియోజకవర్గానికి మొదటిసారి రాక
- ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**మునగాల, జనవరి 6(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలకు పూర్వవైభవం తెస్తామని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెళుతూ మార్గం మధ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారిగా కోదాడ నియోజకవర్గానికి విచ్చేసిన బట్టి విక్రమార్కకి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బొకేలతో శాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, సామినేని ప్రమీల, ఎంపిపి ఎలక బిందు, జెడ్పిటిసి నల్లపాటి ప్రమీల, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మాతంగి బసవయ్య, ఉప్పల జానకి రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పుసుకుంట ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే..

**దమ్మపేట జనవరి 6 (జనంసాక్షి):** దమ్మపేట మండలంలోని మారుమూల గ్రామం అయినా పుసు కుంట గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరు గ్యారెంటీ ల పథకాల గురించి వ్యవసాయ కూలీలతో మార్గ మధ్యంలో ముచ్చటిస్తూ వ్యవసాయ కూలీలకు సంవత్స రానికి 12 వేల రూపాయలు ప్రభుత్వం లబ్ది చేకూరు స్తుందని ఆరు గ్యారెంటీ పథకాల గురించి తెలియజేసి అనంతరం పూసుకుంట గ్రామ పంచా యితీలో జరిగే ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని దరఖాస్తుదారుల నమోదు ప్రక్రియను దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరిని నమోదు చేయించాలని అధికా రులకు గ్రామ ప్రజలకు తగు సలహాలు సూచనలు తెలియజేశారు. మండలంలోని మారుమూల గ్రామా లైన పూసుకుంట, కటుకూరు గ్రామాలలోని ఆదివాసి ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికా రులు నాయకులు సమన్వయం తో కలిసికట్టుగా పని చేస్తు సహకరించాలని తెలిపారు. అనంతరం లబ్ధిదా రుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలోఎంపీపీ సోయంప్రసాద్, ఎండిఓ సిహెచ్ నాగే శ్వరరావు, వసంతరావు, రావు గంగాధర్ రావు, గోపి శాస్త్రి, సర్దార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణ చేయడం సరైన విధానం కాదు : రేకల భద్రాద్రి



**నల్లగొండ బ్యూరో, జనవరి 6 (జనంసాక్షి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీములకు కట్టుబడి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు. శని వారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 420 అంటూ ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోనే 6 గ్యారంటీ లలో రెండు స్కీములను ఇప్పటికే అమలు చేసింద న్నారు. ఈ నెలలో మరో రెండు అమలు చేయడానికి శ్రీకారం చుడుతుంద న్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులంతా సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అయిన ప్పటికీ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు దక్కడంతో అన్ని రంగాలలో అభి వృద్ధి చెందుతుందని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు మాను కోవాలని సూచించారు. క్రిస్టియన్లు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే క్రిస్టియన్లకు న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలు అందుతా యని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల క్రిస్టియన్లు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు.

# త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

## మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మధిర ఆర్ సి ,జనవరి 6 (జనంసాక్షి):** త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలం మామూనూరు గ్రామంలో సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మధిర నియోజకవర్గానికి త్రాగు, సాగునీటి సరఫరా, ఇందిరమ్మ డైరీ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో త్రాగు, సాగు నీటి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. నియోజకవర్గంలో 5 మండలాలలో 131 గ్రామాలు, 147 ఆవాసాలు, ఒక మునిసిపాలిటీ ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 242935, పట్టణ ప్రాంతంలో 29117 మంది జనాభా వున్నారన్నారు. ముదిగొండ మండలానికి జీళ్ళచేరువు డబ్ల్యుటిపి నుండి, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలు, మధిర మునిసిపాలిటీ లకు ముక్రీ హిల్స్ డబ్ల్యుటిపి నుండి త్రాగునీటి వసరఫరా జరుగుతుందన్నారు. డబ్ల్యుటిపి లు పూర్తి స్థాయిలో వినియోగించి నీటి సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. రోడ్ల మరమ్మత్తులు, గ్యాస్ లైన్ ఇతర పనుల్లో ధ్వంసం అయిన పైప్ లైన్ ల మరమ్మతులు చేయాలన్నారు. నీటి సరఫరా తక్కువ వున్న ఆవాసాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్య పరిష్కారం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నియోజకవర్గ సాగుభూమికి నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఎస్పి కెనాల్ సోర్స్ కు లింక్ అక్రమంగా ఉపయోగిస్తే నీటి సమస్య ఉండదన్నారు. కట్టలేరు కుడి, ఎడమ కెనాల్ మిగులు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ పనులు పూర్తిచేయలేదని, నిర్వహణ చేయడం లేదని ఆయన అన్నారు. ఇంకనూ చెల్లించాల్సిన బిల్లులు ఉంటే నిలుపుదల చేయాలన్నారు. ఇందిరమ్మ డైరీ పథకానికి కార్యాచరణ చేయాలన్నారు. 58 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నట్లు, ప్రతి ఒక్కరికి 2 పాడి గేదెలు అందించి, వాటికి పశుగ్రాసం, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తే, మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాక, డెయిరీ పరిశ్రమ రూపుదిద్దుకుంటుందని అన్నారు. పశుగ్రాసం సరఫరా, మార్కెటింగ్ తదితరాలతో యువతకు ఉపాధి కలుగుతుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రణాళిక చేసి, కార్యరూపం తేవాలన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, త్రాగు నీటి సరఫరాలో సమస్యలు అధిగమిస్తామని, అన్ని ఆవాసాలకు త్రాగునీరు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ డైరీపై సంబంధిత శాఖలు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ చేస్తామన్నారు. అనంతరం పేట చెరువును పరిశీలించారు. ఈ సమీక్షలో సిపి సునీల్ దత్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఎస్ఇ సదాశివ కుమార్, ఇర్రిగెషన్ ఎస్ఇ ఆనంద్ కుమార్, ఇఇ రామకృష్ణ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డిఆర్డీవో విద్యాచందన, ఎర్రుపాలెం ఎంపిపి శిరీష, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మార్పు కావాలని ప్రజలు ఈ ప్రజాప్రభుత్వంను తీసుకొచ్చారు

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



**నల్గొండ బ్యూరో,జనవరి 6 (జనంసాక్షి) :** రాష్టంలో మార్పు కావాలని ప్రజలు కోరుకొని ఈ ప్రజా ప్రభుత్వం తీసుకవచ్చారని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం నార్కెట్పల్లి మండలం మాంద్ర గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, 05 లక్షలు రూపాయలతో కల్వర్టు నిర్మాణం పను లకు శంకు స్థాపన చేసి మహిళాల కుట్టు మిషన్లు కేంద్రాని ప్రారం భించిన అనంతరం పంచాయతీ ఆవరణలో నిర్వహించిన "ప్రజాపాలన"లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దర ఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వదంతో మెదటి సారిగా మీ గ్రామానికి వచ్చానన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో నే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య పథకం కింద 10 లక్షలకు పెంపు స్కీమ్ లను అమలు చేశామని తెలిపారు.గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రతి పేద కుటుంబాలకు పథకాలకు అందిస్తామని తెలిపారు.ఈ జనవరి నుండి వచ్చే జనవరి వరకు నిరుద్యోగ యువతకు 2 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.నార్కెట్పల్లి నుండి మాంద్ర వరకు డబుల్ రోడ్డును నిర్మాణం చేసుకుందామని ,మాంద్ర గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేసు కుందామని తెలిపారు.కచ్చితంగా ఈ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు విశేష స్పందన



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28 నుండి నిర్వహిస్తున్న అభయహస్తం – ప్రజాపాలన కార్యక్రమా నికి ప్రజల నుండి విశేషంగా స్పందన లభించిందని సూర్యాపేట జడ్పీ సీఈఓ సురేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డుల జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులను స్వీకరించి, అన్ లైన్ లో నమోదు చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రజలందరూ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ జీకెడి ప్రసాద్, వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, మున్నూరు కాపు మ హాసభ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్, నాయకు లు వీరన్న, తన్వీర్, షఫీ, ఇమ్రాన్, వంశీ, మహేష్, సందీప్, అలీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**మునగాల, జనవరి 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలోని దరఖాస్తుల డేటా ఎంట్రీ ఈనెల 17వ తేదీ లోపల పూర్తిచేయాలని మండల రెవెన్యూ అధికారులకు సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదేశించారు. శనివారం జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి మండల తహసిల్దార్ కార్యాలయంలోని డేటా ఎంట్రీ విధానాన్ని ఆయన పరిశీలించారు. మండలంలో శనివారం వరకు కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆయన తహసిల్దార్ ఆంజనేయులును అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీలను మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల మండల రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ఈనెల 6వ తేదీన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రంలో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున... దరఖాస్తు ఇవ్వని వారు మరోసారి తిరిగి దరఖాస్తులు అందచేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తహశీల్దార్ వి.ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### మహబూబ్ నగర్ కలెక్టర్ ని కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 6 జనంసాక్షి:** మహబూబ్ నగర్ ప్రస్తుత కలెక్టర్ గతంలో దేవరకొండ ఆర్డిఓ గా పనిచేసిన గుగులోతు రవి నాయక్ ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ శనివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయనతో పాటు పీసీసీ సభ్యులు జలా నర్సింహారెడ్డి,నాయిని మాధవరెడ్డి,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, శ్రీరామ్ రెడ్డి. లెండల మోహన్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రాజకీయాలకతీతంగా పథకాలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి

- ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ న్యాయం
- టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా



**హుజూర్ నగర్, జనవరి 6 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల కొరకు అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకున్నవారికి రాజకీయా లకతీతంగా పథకాలను అందించేం దుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా అన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం 16,17,18, 19 వార్డులలో కౌంటర్లను పరిశీలించి ప్రజలకు దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 24 గంటలలోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు కింద రూ.10 లక్షల పెంపు చేయటం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించటం జరిగిందని అన్నారు. బి. ఆర్.ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో కూడా రేషన్ కార్డు అందించలేదని, సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన ఇరిటేషన్లో మతిభ్రమించి ఇష్టం వచ్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఆరు గ్యారెంటీల పథకాలు అందుతాయని ప్రజల వద్దకే కాంగ్రెస్ పాలన జరుగుతుందన్నారు. అభయ హస్తం ప్రజా పాలన ద్వారా గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకం, ఈ పథకాలాన్ని పేద ప్రజలకు అందుతా యన్నారు. దరఖాస్తుదారులు ఎవరు అధైర్య పడవద్దని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియని గడువు ముగిసిన తర్వాత అయినా రెవిన్యూ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకోవచ్చున న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా వార్డుల ఇన్చార్జులు, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపాలిటీ అధికారులు, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, వార్డు కౌన్సిలర్ కారంగుల వెంకటేశ్వర్లు విజయ, కోల మట్టయ్య,బంటు సైదులు, బెల్లంకొండ వెంకట్ నారాయణ, జింగిరాల సైదులు, కొట్టేముక్కల రాములు, ఉప్పల వెంకటేశ్వర్లు, వినోదు, జానీ మియా, పాలడుగు వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రిత వాత్సల్యుడు భగవంతుడు

### త్రిదండి దేవనాథ జీయర్ స్వామి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస వ్రత మహోత్సవాలలో దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు శనివారం రాత్రి పాల్గొన్నారు.సూర్యాపేట పట్టణం ఆధ్యాత్మిక కేంద్రమని కొనియాడారు.ఇక్కడ ఎన్నో పెద్దపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వ హించిన ప్రాంతమని, అలాంటి ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందన్నారు.ఇక్కడ జరిగే కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేణు స్వామి ద్వారా తమకు తెలుస్తుంటాయని తెలిపారు.భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ ధనుర్మాస వ్రత వైభవాన్ని శ్రీకృష్ణ భగవానుని తత్వాన్ని భక్తులకు ఉపదేశించారు.ఆండాళ్ గోష్ఠి, వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.నేటి ఉదయం జిల్లా కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారిని దర్శించుకోనున్నారు.

# సన్న బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి..

**మణుగూరు, జనవరి 6 (జనంసాక్షి):** సన్న బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. సామాన్య కుటుంబాలకు అందనంత గా సన్న బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత నాలుగేళ్లలో ధరలను పోల్చితే ఈ ఏడాది సన్న బియ్యం ధర అనూహ్యంగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 26 శాతం వరకు బియ్యం ధరలు పెరిగాయి. కొత్త బియ్యం తినలేక, పాత బియ్యం కొనలేక వినియోగ దారులు కడుపుకట్టుకుని కూర్చునే పరిస్థితి కనిపిస్తోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల కృష్ణా బేసిన్లో నీరు లేక వరి సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. దీంతో మిల్లర్లు, రిటైల్ వ్యాపారులు కలిసి కొనుగోలుదారుల జేబులను గుల్ల చేస్తున్నారు..

**సామాన్యుడు కొనలేని పరిస్తితి:**

బహిరంగ మార్కెట్లో కొరత ఏర్పడుతున్న కారణంగా వ్యాపారులు ధరలను పెంచేస్తున్నారు. ప్జలకు జీవనాధారమైన నిత్యావసర సరుకుల్లో అతి కీలకమైన బియ్యం ధరలు ఆకాశాన్నంటాయి. రోజుల వ్యవధిలోనే వందల రూపాయల ధర పెరుగుతూ ఉండడంతో నిరుపేదలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. తాజా పరిణామాలను పరిశీలిస్తే, నెల రోజుల వ్యవధిలో క్వింటాలు బియ్యం బస్తా ధర రూ.400 నుంచి రూ.500కు పెరిగిందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ధరలు ఒకేసారి పెరగడంతో సామాన్యులు బియ్యం కొనాలంటే ఆచితూచి అడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**బియ్యం కొరత:**

కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఎక్కువగా బీపీటీలు పండిస్తారు



ఈసారి అధిక ధరలకు వేరే ప్రాంతాలకు ఎగుమతి చేశారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ లో వర్షాభావం వల్ల వరి పంట సరిగ్గా పండగ పోవటం వల్ల అక్కడి మిల్లర్లు ఎక్కువ ధర తో పాటు వెంటనే నగదు చెల్లించటంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. బీపీటీ లు తక్కువగా పండించడం ఇక్కడ నుంచి అధిక సంఖ్యలో వడ్లు కొనుగోలు చేయడంవల్ల భారీగా కొరత ఏర్పడింది. వేరే జిల్లాల నుంచి సన్న బియ్యం దిగుమతి కాకపోవడం వల్ల ధరలు పెరిగి వినియోగదారులకు ఇబ్బందికరంగా మారింది.

# ఏథర్ నుంచి కొత్త స్కూటర్..

## సింగిల్ ఛార్జ్‌తో 157కేఎం



ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ నుంచి మరో కొత్త స్కూటర్ విడుదలైంది. ఎప్పటి నుంచో టీజర్లతో ఊరిస్తూ వస్తున్న ఏథర్ 450 అపెక్స్‌ను ఆ సంస్థ శనివారం లాంచ్ చేసింది. దీని ధర రూ.1.89 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. ఏథర్ ప్రస్తుతం 450 ఎస్, 450 ఎక్స్ పేరిట రెండు మోడళ్లను విక్రయిస్తోంది. వాటితో పోలిస్తే కొత్త స్కూటర్‌లో అదనంగా ఏమేం తీసుకొచ్చారు? కొత్త స్కూటర్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ఏథర్ కొత్త స్కూటర్‌లో 3.7 బ్యాటరీ ఇచ్చారు. ఇది సింగిల్ ఛార్జితో 157 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ చెబుతోంది. ఇందులో మొత్తం ఐదు రైడింగ్ మోడ్‌లు ఇచ్చారు. వ్రాప్ మోడ్ స్థానంలో కొత్తగా వ్రాప్ ప్లస్‌ను పరిచయం చేశారు. అలాగే మ్యాజిక్ ట్విస్ట్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చారు. సాధారణంగా బ్రేక్ వేసేటప్పుడు థ్రోటల్ రిలీజ్ చేస్తూ.. బ్రేక్ అప్లయ్ చేస్తుంటాం. ఈ కొత్త ఫీచర్‌లో థ్రోటల్ రిలీజ్ చేసిన ప్రతిసారీ బ్రేక్ వేయాల్సిన అవసరం ఉండదు. ఆటోమేటిక్‌గా బ్రేక్ అప్లయ్ అవుతుంది. ఈ స్కూటర్ 2.09 సెకన్లలోనే 0-40 కేఎంపీహెచ్ వేగాన్ని అందుకుంటుంది. గరిష్ఠంగా 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఏథర్ 450 అపెక్స్‌ను ఇడియమ్ బ్లూ రంగులో తీసుకొచ్చారు. ఇది ఐదేళ్లు/ 60వేల కిలోమీటర్ల బ్యాటరీ వారెంటీతో వస్తోంది. 450ఎక్స్‌తో పోలిస్తే హార్డ్‌వేర్ పరంగా ఇతర మార్పులేవీ చేయలేదు. ఈ స్కూటర్ బుకింగ్స్ గత నెల నుంచే ప్రారంభమయ్యాయి. రూ.2500 చెల్లించి స్కూటర్‌ను బుక్ చేసుకోవచ్చు. మార్చి నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి.

## ఎర్రసముద్రంలో దాడులు..

# సరకు రవాణా వ్యయం పైపైకి..!

**ఢిల్లీ జనం సాక్షి:**




ఎర్ర సముద్రంలో జరుగుతున్న వరుస దాడులు ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. యెమెన్‌కు చెందిన హౌతీలు జరుపుతున్న దాడులు నౌకా రవాణాను దెబ్బతీస్తున్నాయి. దీంతో భారత వాణిజ్యంపైనా ప్రభావం పడుతోంది. ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడి మూలంగా సరకు రవాణా వ్యయం, ఇన్సురెన్స్ ప్రీమియం పెరగనుందని ఆర్థిక మేధోసంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ పేర్కొంది. సరకు రవాణా కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉందని తెలిపింది. మధ్యధరా సముద్రానికి, హిందూ మహాసముద్రానికి మధ్యనున్న ఎర్ర సముద్రంలో బాబ్ ఎల్ మాందెబ్ జలసంధి గుండా సరకు రవాణా నౌకలు ప్రయాణం చేస్తుంటాయి. ఈ జల సంధి వద్దే హౌతీలు దాడులు జరుపుతున్నారు. దీంతో ప్రస్తుతం నౌకలు కేప్ ఆఫ్ గుడ్ హోప్ గుండా ప్రయాణం చేయాల్సి వస్తోంది. దీంతో సరకు రవాణా 20 రోజులు ఆలస్యం అవుతోంది. హౌతీల దాడులతో భారత వాణిజ్యంపైనా తీవ్ర ప్రభావం పడుతోంది. మధ్యప్రాశ్చం, ఆఫ్రికా, యూరప్ దేశాలతో మన దేశ వాణిజ్యం ప్రధానంగా ఈ మార్గం గుండానే జరుగు తోంది. మన దేశానికి వచ్చే క్రూడాయిల్, ఎల్‌ఎన్‌జీ దిగుమతుల కోసం భారత్ బాబ్ ఎల్ మాందెబ్ జల సంధిపైనే ఆధారపడుతోంది. యూరప్, ఆఫ్రికాతో జరిగే వాణిజ్యంలో 50 శాతం దిగుమతులు, 60 శాతం ఎగు మతుల కోసం ఈ మార్గమే ఆధారం. మొత్తం 113 బిలియన్ డాలర్ల వర్తకం జరుగుతోంది. హౌతీల దాడుల కారణంగా కేప్ ఆఫ్ గుడ్ హోప్ వంటి ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూడాల్సిన అవసరం ఏర్పడిందని జీటీఆర్ పేర్కొంది. అంతేకాకుండా క్రూడాయిల్, ఎల్‌ఎన్‌జీ కోసం ఇతర దేశాలను ఆశ్రయించడంతోపాటు, దాడుల నేప థ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలనూ భారత్ పరిశీలించే అవకాశం ఉందని వెల్లడించింది. "ఎర్ర సముద్రంలో దాడుల కారణంగా షిప్పింగ్ కాస్ట్ 40-60 శాతం మేర పెరిగే అవకాశం ఉంది. ఇతర మార్గాల ద్వారా ప్రయా ణం వల్ల సరకు రవాణా 20 రోజుల మేర ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఇన్సురెన్స్ ప్రీమియం సైతం 15-20 శాతం మేర పెరిగే అవకాశం ఉంది" అని జీటీఆర్ఐ పేర్కొంది. బాబ్ ఎల్ మాందెబ్ జలసంధిలో షిప్పింగ్ అంతరాయాలను భారతదేశం చాలా కాలం పా టు ఎదుర్కోవాల్సి ఉంటుందని, స్వప్రయోజనాలను కాపాడుకోవడానికి భారత్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉం దని జీటీఆర్ఐ సహ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ అన్నారు. దక్షిణాఫ్రికా, అమెరికా వంటి దేశాల నుంచి చమురు దిగుమతి చేసుకోవడం, దాడులకు ఆస్కారం లేని మార్గాలను అనుసరించడం, వాణిజ్యంపై ప్రభావం పడిన కంపెనీలను ఆర్థికంగా ఆదుకోవడం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## ఎలక్ట్రికల్ విడిభాగాలకు నాణ్యతా నిబంధనలు తప్పనిసరి

**ఢిల్లీ జనం సాక్షి:**

స్విచ్, సాకెట్- అవుట్‌లెట్, కేబుళ్లు తదితర ఎలక్ట్రికల్ విడిభాగాలకు తప్పనిసరి నాణ్యాతా నిబంధనలను ప్రభుత్వం విడుదల చేసింది. నాసిరకం ఉత్పత్తుల దిగుమతులను నియంత్రించడం, దేశీయ తయారీని ప్రోత్సహించడం దీని వెనక ప్రభుత్వ ఉద్దేశమని పరిశ్రమ ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) తెలిపింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం.. భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్) గుర్తు లేకుండా విద్యుత్తు విడిభాగాల తయారీ, విక్రయం, దిగుమతి లాంటివి చేయకూడదు. నోటిఫికేషన్ జారీ చేసిన 6 నెలల తర్వాత ఈ ఆదేశాలు అమల్లోకి రానున్నాయి. ఎగుమతుల కోసం దేశీయంగా తయారు చేసిన వస్తువులకు ఈ ఆదేశాలు వర్తించవు. ఎంఎస్ఎమ్ఈ రంగ ప్రయోజనాలను పరిరక్షించే నిమిత్తం నిబంధనల పాటింపులో కొన్ని సడలింపులు ఇచ్చారు. నిబంధనలను పాటించేందుకు చిన్న పరిశ్రమలకు అదనంగా 9 నెలల సమయం, సూక్ష్మ సంస్థలకు మరో 12 నెలల సమయం ఇచ్చారు. అయితే ఏయే ఉత్పత్తులకు నాణ్యతా నియంత్రణ ఆదేశాలు వర్తింపజేయాలనే విషయాన్ని సంబంధిత వర్గాలు, బీఐఎస్‌తో డీపీఐఐటీ సంప్రదింపులు చేస్తోంది. బీఐఎస్ చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తే మొదటిసారైతే రెండేళ్ల వరకు జైలు శిక్ష /కనీసం రూ.2 లక్షల జరిమానా విధిస్తారు. రెండో సారైతే ఈ జరిమానా కనీసం రూ.5 లక్షలకు పెరుగుతుంది. ఆ తదుపరి వస్తువుల విలువపై 10 రెట్ల వరకు జరిమానా కట్టాల్సి వస్తుంది.

## ఆ అకౌంట్లపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలొద్దు..

# బ్యాంకులకు ఆర్‌బీఐ ఆదేశం

**ఢిల్లీ జనం సాక్షి:**




బ్యాంకు ఖాతాల్లో మినిమమ్ బ్యాలెన్స్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. గడిచిన రెండేళ్లలో ఎలాంటి లావాదేవీలూ జరపని ఖాతాల విషయంలో మినిమమ్ బ్యాలెన్స్ లేదన్న కారణంతో ఛార్జీలు విధించొద్దని బ్యాంకులకు స్పష్టంచేసింది. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నగదు బదిలీ కోసం తెరిచిన ఖాతాలు రెండేళ్లకు మించి వాడుకలో లేనప్పటికీ.. వాటిని నిరుపయోగంగా లేని ఖాతాలుగా గుర్తించకూడదని సూచించింది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడంలో భాగంగా ఇటీవల ఆర్‌బీఐ ఈ సర్క్యులర్ జారీ చేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆర్‌బీఐ కొత్త నిబంధనల ప్రకారం.. వాడుకలో లేని ఖాతాలు నిరుపయోగంగా మారుతున్నాయన్న విషయాన్ని బ్యాంకులు ఎస్సెమ్మెస్, లెటర్, లేదా ఇ-మెయిల్ రూపంలో ఖాతాదారులకు తెలియజేయాలి. ఒకవేళ ఖాతాదారులు అందు బాటులో లేని పక్షంలో నామినీకి ఆ సమాచారాన్ని చేరవేయాలని బ్యాంకులకు ఆర్‌బీఐ వెల్లడించింది. ఆర్‌బీఐ తాజా నివేదిక ప్రకారం.. బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు పెరుగుతున్నాయి. 2023 మార్చి నాటికి ఈ తరహా డిపాజిట్లు రూ.42,272 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.32,934 కోట్లుగా ఉంది. అంటే 28 శాతం మేర అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు పెరిగాయి. క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న ఈ తరహా డిపాజిట్లను వారసులు లేదా హక్కుదార్లు గుర్తించేందుకు వీలుగా పేరిట ఓ కేంద్రీకృత వెబ్ పోర్టల్‌ను ఆర్‌బీఐ అందుబాటులోకి తెచ్చింది. ఒకవేళ 10 ఏళ్లు అంతకంటే ఎక్కువ కాలం పాటు ఏదైనా ఖాతాలో డిపాజిట్ అన్‌క్లెయిమ్డ్‌గా ఉంటేనే దానిని 'డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్' ఫండ్ పథకానికి బదిలీ చేయాలి.

# విద్యుత్తు టాటా పంచ్

## వచ్చే 18 నెలల్లో అయిదుకు పైగా ఈవీలు

**ఢిల్లీ జనం సాక్షి:**




రాబోయే 18 నెలల్లో అయిదుకు పైగా విద్యుత్ వాహనాలను (ఈవీలు) తీసుకొని వచ్చే యోచనలో ఉన్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ (టీపీఈఎం) తెలిపింది. అధునాతన విద్యుత్తు వాహన ఆర్కిటెక్చర్ 'యాక్టి.ఈవీ' ప్లాట్‌ఫామ్‌పై ఈ వాహనాలను ఆవిష్కరిస్తామని తెలిపింది. విభిన్న డిజైన్లు, పరిమాణాలు, రూపాల్లో కొత్త మోడళ్లు ఉంటాయని కంపెనీ వివరించింది. ఈ ఆర్కిటెక్చర్‌పై మొదటి మోడల్ 'పంచ్.ఈవీ'ని శుక్రవారం విడుదల చేసింది. ఇది స్పోర్ట్ యుటిలిటీ వాహనం (ఎస్‌యూవీ) పంచ్‌కి విద్యుత్తు వెర్షన్. రూ.21,000 డౌన్‌పేమెంట్‌తో పంచ్.ఈవీ కోసం ఆన్‌లైన్ బుకింగ్‌లను సంస్థ ప్రారంభించింది. ఒక్కసారి ఛార్జింగ్‌తో 300 కి.మీల నుంచి 600 కి.మీ.ల దూరం ప్రయాణించే పలు బ్యాటరీ ప్యాక్ డిజైన్లను యాక్టి ఈవీ అందించనునుంది.

## జాతీయం అంతర్జాతీయం

## యూపీఐ మోసాన్ని తిప్పికొట్టిందిలా..

# మహిళ పోస్ట్ వైరల్




**ముంబయి (జనం సాక్షి):**

సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. వీటిపై ఎంత అవగాహన కల్పిస్తున్నా.. నేరగాళ్లు కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటీవల ముంబయికి చెందిన మహిళకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. యూపీఐ బదిలీ పేరుతో ఓ వ్యక్తి ఆమె నుంచి డబ్బులు దోచుకునేందుకు ప్రయత్నించాడు. అయితే, అందులో ఏదో మోసం ఉందని గ్రహించిన ఆమె.. చాకచక్యంగా అతడి యత్నాన్ని భగ్నం చేసింది. తనకు ఎదురైన అనుభవాన్ని వివరిస్తూ సోషల్ మీడియాలో ఆమె చేసిన సుదీర్ఘ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. "ఇటీవల ఓ వ్యక్తి యూపీఐ బదిలీతో నన్ను మోసం చేసేందుకు ప్రయత్నించాడు. మా నాన్న ఇంట్లో లేని సమయంలో నాకు ఓ వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. నా నంబరును మా నాన్నే ఇచ్చారని అవతలి వ్యక్తి చెప్పాడు. బేటా అంటూ మాట కలిపాడు. మా నాన్నకు రూ.25 వేల ఎల్ఐసీ డబ్బులు ఇవ్వాలని, ఆయనకు గూగుల్‌పే లేకపోవడంతో నా నంబరుకు పంపిస్తానని అన్నాడు. మా నాన్నకు నిజంగానే గూగుల్ పే లేకపోవడంతో అతడు చెప్పిన మాటలు నేను నమ్మాల్సి వచ్చింది. అందుకే డబ్బు పంపించమని చెప్పా" "నేను అతడితో కాల్‌లో ఉండగానే.. నా ఫోన్‌కు రూ.20వేలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు మెసేజ్ వచ్చింది. ఆ తర్వాత ఇంకో రూ.5వేలు పంపిస్తున్నానని చెప్పాడు. అయితే, ఈసారి నాకు రూ.50 వేలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు మెసేజ్ వచ్చింది. అప్పుడు ఆ వ్యక్తి నన్ను మిగతా రూ.45 వేలు తిరిగి పంపించమని కోరాడు. రెండుసార్లు డబ్బులు పంపినట్లు మెసేజ్ వచ్చినా.. నా అకౌంట్లో జమ కాలేదు. అదే విషయాన్ని అతడికి చెప్పా" "గూగుల్‌పే యాప్‌లోనూ డబ్బులు వచ్చినట్లు మెసేజ్ చూపించింది. కానీ అకౌంట్లోకి రాలేదు. అప్పుడు నాకు అతడిపై అనుమానం వచ్చింది. ఏదో మోసం జరుగుతోందని గ్రహించా. మా నాన్న వచ్చేదాకా ఆగమని, ఆయన నంబరు నుంచి కాల్ చేస్తా అని చెప్పా. ఆ వెంటనే అవతలి వ్యక్తి ఫోన్ కట్ చేసేశాడు. అది మోసపూరిత కాల్ అని అప్పుడు నాకు స్పష్టంగా అర్థమైంది" అని ఆ మహిళ తన పోస్టుల్లో వివరించారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. నిజమే మరి.. తెలిసిన వ్యక్తుల పేర్లతో ఇలాంటి నకిలీ కాల్స్, మెసేజ్‌లు రావడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. దీంతో ప్రజలు సులువుగా మోసాల బారిన పడుతున్నారు. అందుకే.. ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు, పోలీసులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు.




## రూ.4లక్షలు పెట్టి టికెట్లు కొంటే.. ఆ విమానయాన సర్వీసుకు షాకైన కుటుంబం

కుటుంబంతో కలిసి సంతోషంగా ప్రయాణించాలనుకున్న ఓ మహిళకు చేదు అనుభవం ఎదురైంది. విమానయాన సంస్థ ఇచ్చిన సర్వీసును చూసి ఆమె షాకైంది. తమకు కలిగిన ఇబ్బంది పట్ల విమాన సిబ్బంది శ్రద్ధ వహించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటన ఎయిర్ ఇండియా విమానంలో చోటు చేసుకొంది. అసలేం జరిగిందంటే..?ఎయిర్ ఇండియాకు చెందిన ఓ విమానం ఇటీవల దిల్లీ నుంచి టొరంటోకు బయలుదేరింది. శ్రేతి గార్గ్ అనే మహిళ తన భర్త, ఇద్దరు చిన్నారులతో కలిసి అందులో ప్రయాణించారు. తమకు కేటాయించిన సీట్ల హ్యాండిల్స్ విరిగిపోయి వైర్లు బయటకి వచ్చాయని, ఎదురుగా ఉన్న స్క్రీన్లు సైతం పని చేయలేదని ఆమె విమాన సిబ్బందికి ఫిర్యాదు చేశారు. వారు సిస్టమ్‌లను రీబూట్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ సమస్యలు చాలవంటూ కాసేపటికే హెడ్ లైట్లు పని చేయడం మానేశాయి. దీంతో వారు చిన్నారులతో చీకట్లో గడపాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా తమకు నాసిరకం సేవలు అందించడంపై సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "నా కుటుంబంతో కలిసి ఆనందంగా ప్రయాణించేందుకు కేవలం టికెట్ల కోసమే రూ.4.5 లక్షలు వెచ్చించా. కానీ, ఆ జర్నీ మాకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. తెగిన వైర్ల కారణంగా మా చిన్నారుల రక్షణపై ఆందోళన చెందాం. మాకు తలెత్తిన సమస్యల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించింది" అంటూ పోస్టు పెట్టారు. వైరల్‌గా మారిన ఈ వీడియోను ఇప్పటివరకూ 2.8 మిలియన్ల మంది వీక్షించారు. ఆమె పోస్ట్‌పై ఎయిర్ ఇండియా స్పందించలేదు.

# ఇస్రో మరో ఘనత..!

## లగ్రాంజ్ పాయింట్‌కు ఆదిత్య-ఎల్1: మోదీ ట్వీట్

**బెంగళూరు (జనం సాక్షి)**



సూర్యుడిని అధ్యయనం చేసేందుకు నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య-ఎల్1 తన గమ్యస్థానాన్ని విజయవంతంగా చేరుకుంది. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌ను తుది కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం చేపట్టిన కీలక విన్యాసం ఫలించింది. భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి దీన్ని పంపించారు. ఇక్కడి నుంచి ఇది నిరంతరం సూర్యుడిని పర్యవేక్షిస్తుంది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రధాని మోదీ ఎక్స్‌లో వెల్లడించారు. శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. "భారత్ మరో అరుదైన ఘనత సాధించింది. దేశ తొలి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్య-ఎల్1 తన గమ్యస్థానాన్ని చేరుకుంది. అత్యంత సంక్లిష్టమైన అంతరిక్ష యాత్రల్లో మన శాస్త్రవేత్తల అంకితభావానికి ఇది నిదర్శనం. ఈ అద్భుత విజయం సాధించిన శాస్త్రవేత్తలకు అభినందనలు. మానవాళి ప్రయోజనాల కోసం శాస్త్రసాంకేతిక రంగంలో కొత్త శిఖరాలకు చేరుకునే మన ప్రయాణం కొనసాగుతుంది" అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆదిత్య-ఎల్1 విజయంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హర్షం వ్యక్తం చేశారు. "ఇస్రో మరో ఘన విజయం అందుకుంది. ఈ ఘనత సాధించిన శాస్త్రవేత్తలకు అభినందనలు. ఈ మిషన్‌తో మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. సూర్యుడు-భూమి వ్యవస్థలపై మన జ్ఞానాన్ని మరింత మెరుపరుస్తుంది. ఇస్రో మిషన్లలో మహిళా శాస్త్రవేత్తలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారు. ఇది మహిళా సాధికారితను మరింత ఉన్నత కక్ష్యలోకి తీసుకెళ్తుంది" అని రాష్ట్రపతి కొనియాడారు. అటు కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. "మూన్ వాక్ నుంచి సన్ డ్యాన్స్ వరకు..! ఆదిత్య-ఎల్1 తుది కక్ష్యలోకి చేరుకుంది. ఇస్రోకు అభినందనలు" అని ఆయన ప్రశంసించారు. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం 'ఆదిత్య-ఎల్1' లక్ష్యం. భారత్ తరఫున సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. గతేడాది సెప్టెంబరు 2న శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందుకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నాయి.

## బెంగాల్‌లో కిమ్ పాలన.. దీదీపై కేంద్రమంత్రి విమర్శలు

**కోల్‌కతా జనం సాక్షి:**

సోదాలకు వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులపై పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఓ నేత అనుచరులు మూకుమ్మడి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా తీవ్రంగా స్పందించింది. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. "పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యం కనిపించడం లేదు. ఉత్తర కొరియాలోని కిమ్ తరహా ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ రాష్ట్రంలో నడిపిస్తున్నారు. రాష్ట్రంలో హత్యలు జరిగినా కొత్త విషయం కాదని కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ కూడా అంటున్నారు. ఇదేనా మమత ప్రజాస్వామ్య ప్రభుత్వం" అంటూ కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బెంగాల్‌లో ఈడీ అధికారులపై దాడి



రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించి ఈడీ అధికారులు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఉత్తర 24 పరగణాల జిల్లా సందేశ్‌ఖాలీ ప్రాంతంలో స్థానిక తృణమూల్ నేత షేక్ షాజహాన్ ఇంటికి వెళ్లారు. ఇంతలో షాజహాన్ దంపతులు, వందలాది మంది స్థానికులతో కలిసి అక్కడికి వచ్చి ఈడీ అధికారులపై దాడికి దిగారు. తుపాకులతో బెదిరించారు. వారి వాహనాలను ధ్వంసం చేశారు.



## ఎల్‌ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని(జనంసాక్షి):**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజక వర్గంలోని మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన కందునూరి అంజలి కి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. అంజలి కడుపునొప్పికి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2.50 లక్షల ఎల్ ఓసి మంజూరు చేయించగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## మళ్లీ రూ.2 వేల నోట్ల మార్పిడి

**ఆర్‌బిఐ, పోస్టాఫీసుల్లో మార్చుకునే అవకాశం**

**ముంబై(జనంసాక్షి):**గతేడాది మేలో రద్దు చేసిన రూ.2000 నోట్లకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. విలువైన రూ.2000 నోట్ల మార్పిడి కోసం పౌరులకు మరో అవకాశం కల్పించింది. దేశంలోని ఆర్‌బీఐ కార్యాలయాలు, పోస్టాఫీసుల వద్ద పెద్దనోట్లను మార్చుకోవచ్చని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిసింది.అయితే రూ.2000 నోట్లు మార్చుకునే పౌరులు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లభిస్తున్న దరఖాస్తు ఫామ్ నింపి పోస్టాఫీసు ద్వారా ఆర్‌బీఐకి పంపవచ్చని రిజర్వ్ బ్యాంక్ చెప్పింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా గతేడాది మే నెలలో రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు భారతీయ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా ప్రజలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న అప్లికేషన్ ఫారమ్‌ను పూర్తిచేయాలి. ఆ తర్వాత దగ్గర్లోని ఏదైనా స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసులకు పంపాలి. ఎఫ్ఏక్యూలో సమాచారం ప్రకారం ఒక వ్యక్తి పోస్టాఫీసు బేస్డ్ ఫెసిలిటీలతో పాటు 19 ఇష్యూ కార్యాలయాల్లో ఒకేసారి రూ.20,000 వరకు నోట్లను మార్చుకోవచ్చు.

# నాయీబ్రహ్మణుల సమస్యలు పరిష్కరించండి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నాయకుల వినతి**

కరీంనగర్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) : శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానాల కిషన్, జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకట స్వామి, రాష్ట్ర సలహాదారులు శ్రీరాముల బాల సురేందర్ లతో కలిసి నాయీబ్రాహ్మణ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రంలో ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నాయీబ్రాహ్మణులు జీవనోపాధి కోసం నిర్వహించుకునే క్షౌరశాలలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఈ ప్రభుత్వం కూడ తిరిగి కొనసాగించడం కోసం అదేశాలు ఇచ్చినందుకు రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణుల పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాయీబ్రాహ్మణులు సామాజిక అభివృద్ధికి, ఆర్థికపరమైన అభివృద్ధికి, అదేవిధంగా రాజకీయ పరమైన చైతన్యం కోసం తెలంగాణలోని వివిధ దేవాలయంలో కళ్యాణకట్టలలో పనిచేస్తున్న



నాయీబ్రాహ్మణ కులస్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ సహకార సమాఖ్యను నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ నుండి కార్పొరేషన్ గా మార్చి ప్రతి యేటా 250 కోట్ల బడ్జెట్ ను కేటాయింపు చేసి దాని ద్వారానే నాయీబ్రాహ్మణుల సంక్షేమం చెప్పట్టలాని నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. పేదరికంలో ఉన్న నాయీబ్రాహ్మణులకు కనీసం నివాస గృహాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక అలాంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని నాయీబ్రాహ్మణ కులవృత్తి పరమైన ఉద్యోగ ఖాళీలలో బార్ బార్ పోస్టులను కేవలం నాయీబ్రాహ్మణులను మాత్రమే నియామకాలు చేపట్టాలని కోరడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పుణ్యక్షేత్రాలలో ప్రతి సంవత్సరం జరిగే వివిధ దై?వ జాతరలో సమ్మక్క సారలమ్మ తదితర ప్రముఖ దేవాలయాలలో భక్తులు సమర్పించే తలనీలాలను వేలము పద్ధతిలో నాయీబ్రాహ్మణులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని మా నాయీబ్రాహ్మణులు రోజంతా నిలబడి కులవృత్తి నిర్వహణ చేయడం ద్వారా అనేక అరోగ్య పరమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయని కనుక వారికి 50 సంవత్సరాలు దాటిన తరువాత ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పింఛను మంజూరు చెయ్యాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలసి వినతిపత్రం అందజేయడం జరిగిందని మంత్రి వీటిపైన సానుకూలంగా స్పందించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి**

**ఎడపల్లి, జనవరి 6 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను అందిస్తామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమిక్షా సమావేశాన్ని నిర్వహించడంతోపాటు ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ సర్కారు ఎన్నికలకు ముందే మేనిఫెస్టోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లు మొట్టమొదటిసారిగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. అలాగే మిగిలిన పథకాలను అర్హులైన వారికి అందించే విధంగా ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సభలలో ప్రజలు అందించిన దరఖాస్తులను ఈనెల 17వ తేదీ కల్లా ఆన్లైన్లో నమోదు చేయడం పూర్తి అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన కుటుం బాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుం



దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రజాపాలన కొనసాగిస్తుందని దొరల పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు.సంక్షేమ పథకా లు అందించే బాధ్యత నాదేనని భరోసా ఇచ్చారు.ఆర్డీవో రాజాగౌడ్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఎడపల్లి ఎంపీడీవో గోపాల కృష్ణ, ఎంపీవో సుభాష్ చంద్రబోస్, ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, జిల్లా కాం గ్రెస్ నాయకులు బిల్ల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, మచ్కూర్ గంగాధర్, యూత్ కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ ఫర్హాన్, మండల అధ్యక్షులు ఐరేండ్ల నవీన్, రత్నాకర్ రెడ్డి, శంకర్ నాయుడు, ఇస్మాయిల్, రామ్ గోపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరాముని తలంబ్రాల పంపిణీ

**జమ్మికుంట(జనంసాక్షి):**ఈ రోజు దుర్గా కాలనీ లో అయోధ్య రామతీర్థ ట్రస్ట్ వారు పంపించిన శ్రీ రాముని తలంబ్రాలను శ్రీ బాల అభయ0జనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వార్డు పెద్దలు యువకులు అందరం కలసి ఇంటి ఇంటికి తలంబ్రాలను అంగరంగ వైభవంగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉడుగుల మహేందర్ ,బొజ్జ శరత్ ,గాండ్ల సంపత్,రాధ రవి,ముకుంద తిరుపతి,బొజ్జ శ్రవన్, సాయినీ వెంకటేశం, హనుమాన్ల శేంకరయ్య, మిడీవెల్లి కుమార్,కొలకని రవి ,చొప్పరి రాము, ముకుంద సాయి వంశీ, న్యాలం ప్రకేష్,ఆకుల అంజి, పంచగిరి అఖిల్, విలసగరం శ్రీధర్,బాశవేని రాము ఏబుసి అనిల్,వంతాడుపుల నవీన్,ఏబుషి వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలపై సలహాలివ్వండి

ఉన్న చట్టపరమైన అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో తగిన మార్పులను సూచించాలని కోవింద్ కమిటీ తాజాగా ఓ ప్రకటనలో కోరింది. జవనరి 15లోగా ప్రజలు తమ సలహాలు ఇవ్వొచ్చని వెల్లడించింది. ఈ సూచనలను కమిటీ వెబ్‌సైట్ నీనినీవ.ఐనీల.తినిలో పోస్ట్ చేయాలని లేదంటే ఈ-మెయిల్ చేయాలని తెలిపింది.ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం గతేడాది సెప్టెంబరులో ఈ కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది.

## భోపాల్‌లో కలకలం

**– వసతిగృహం నుంచి 26 మంది బాలికల మిస్సింగ్..!**

భోపాల్(జనంసాక్షి): అక్రమంగా నిర్వహిస్తోన్న వసతి గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ శివారులో ఉన్న ఈ వసతి గృహంలో బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో ఆకస్మిక పర్యటన నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.పర్వాలియా ప్రాంతంలో ఉన్న ఆంచల్ బాలికల వసతి గృహంలో గుజరాత్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌కు చెందిన బాలికలు ఆశ్రయం పొందుతున్నారు. తన ఆకస్మిక పర్యటనలో ప్రియాంక్.. రిజిస్టర్‌ను పరిశీలించారు. మొత్తం 68 మంది బాలికలు ఉండాలి. కానీ అక్కడున్న అమ్మాయిల్లో 26 మంది తక్కువగా ఉన్నారు. వసతి గృహం డైరెక్టర్‌ను ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దాంతో పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. షెల్టర్ హోం నిర్వహణలో ఎన్నో లోపాలు ఉన్నాయని, అక్రమంగా నడుపుతున్నారని పోలీసులు తెలిపారు. ఆశ్రయం పొందుతున్న బాలికల వయసు ఆరు నుంచి 18 ఏళ్ల మధ్య ఉంటుందని ప్రియాంక్ తెలిపారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట పురుష సిబ్బంది కూడా కాపలా ఉంటున్నారని గుర్తించారు. దీనిపైకి సంబంధించి రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి కమిషన్ నోటీసులు పంపింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని భాజపా నేత, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సూచించారు.



## ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేస్తాం

**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం:మంత్రి జూపల్లి కృష్ణారావు**

**బిచ్కుంద (జనంసాక్షి):** ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, ప్రజాస్వామిక వాతావరణం ఏర్పాటుకు ప్రభుత్వం పాటుపడాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా బిచ్కుంద మండలం ఎల్లారాం గ్రామానికి వచ్చిన ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి క్రిష్ణారావుకి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ ను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా 317 ను కూడా రద్దు చేసే విధంగా కృషి చేయాలని, పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా బకాయిలు సకాలంలో చెల్లించాలని, ఉద్యోగుల సంయుక్త స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని టీఎస్ సీపీఎస్ ఈయు బిచ్కుంద మండల శాఖ తరుపున ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, రాథోడ్ శ్రీనివాస్, పద్మా , రాజహంస, నాగయ్య, నయిమ్, భాస్కర్ మరియు పెద్దమొత్తంలో భాధిత ఉద్యోగ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గ సమావేశం ఎప్పుడో..?

**వీలైనంత త్వరగా నిర్వహించాలని కౌన్సిలర్ సావిత్రి గంగాధర్ గౌడ్**



బోధన్(జనంసాక్షి): బోధన్ మున్సి పల్ పాలకవర్గం సమావేశంను ఎప్పుడు నిర్వహిస్తారని 10వ వార్డ్ కౌన్సిలర్ పి సావిత్రి గంగాధర్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, గత 5నెలలుగా మున్సిపల్ పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. కొన్ని వార్డులకే అభివృద్ధి పరిమితం అవుతుందని మిగతా వార్డులు అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయన్నారు. సమావేశాలు నిర్వహించకపోవడం మూలంగా అభివృద్ధి నిధులు వెనక్కిపోతున్నాయని మున్సిపల్ అధికారులు అంటున్నారని అందువల్ల నూతనంగా ఎన్నికైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ మున్సిపల్ పై సమిక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. బోధన్ మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడడం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో జరిగిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ లు ఆవేదన చెందుతున్నారన్నారు. పనులు చేయడానికి ముందుకు రావడం లేదని ఈ విషయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పందించి బోధన్ మున్సిపల్ సమిక్షా సమావేశాన్ని నిర్వహించి బోధన్ పట్టణ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని పి.సావిత్రి గంగాధర్ గౌడ్ కోరారు.

## 9న సాలూర క్రికెట్ టోర్నమెంట్



**బోధన్(జనంసాక్షి):**సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుండి సాలూర మండల క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -3 ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ మేరకు మొదటి బహుమతి 22, 222 రూపాయలు, రన్నర్ ప్రైజ్ 11 వేల 111 రూపాయలుగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతీ జట్టు ఎంట్రీ ఫీజుగా 1100 రూపాయలు చెల్లించాలని, ఈ టోర్నీ కేవలం బోధన్ రూరల్, సాలూర మండల జట్లకు మాత్రమేనని, ప్రతీ మ్యాచ్ 10 ఓవర్లు ఉంటాయని, సెమి ఫైనల్ మరియు ఫైనల్ మాత్రం 12 ఓవర్లు ఉంటాయన్నారు. ప్రతీ మ్యాచ్ కు ప్లేయర్ ఆధార్ కార్డు చూడబడుతుందని, ఒక టీమ్ లో ఆడిన ఆటగాడు మరొక టీమ్ లో అడరాదని, ప్రతీ మ్యాచులో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఉంటుందన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరిస్ కూడా ఉంటుందన్నారు. మ్యాచ్ నిర్ణయించిన సమయనికి అందరు రావాలని, అంపైర్ నిర్ణయం తుది నిర్ణయమని స్పష్టం చేశారు. సాలూర సహకార సంఘం మైదానంలో జరిగే ఈ పోటీలలో పాల్గొని చెట్లు ఈనెల 8వ తేదీ కల్లా ఎంట్రీ ఫీజు చెల్లించాలని 9వ తేదీ నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు వివరించారు.

## ముస్త్యాల సర్పంచ్ వినతికి స్పందించిన ఆర్జి -1 జిఎం



**రామగిరి, (జనంసాక్షి) :**రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య వినతి పత్రానికి ఆర్జీ 1 జీఎం శ్రీనివాస్ స్పందిం చారు. సుందిళ్ల - ముస్త్యాల ప్రధాన రహదారి తారు రోడ్డు మధ్యలో వైట్ లైన్స్ పనులను శనివారం ప్రారంభించారు. సుందిళ్ల - ముస్త్యాల మీ దుగా మంథనికి వెళ్లే నూతన తారు రోడ్డు కు స్పీడ్ బ్రేకర్లకు రేడియం, వైట్ లైన్స్ వేయించాలని, అలాగే రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని సింగరేణి ఆర్ జీ 1 జీ ఎం శ్రీనివాస్ ని గత నాలుగు రోజుల క్రితం కలిసి సర్పంచ్ రామగిరి లావణ్య కలిసి వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. తమ వినతి పత్రానికి స్పందించి వైట్ పెయింటింగ్ పనులను ప్రారంభించిన జిఎం శ్రీనివాస్ కు గ్రామ సర్పంచ్ రామ గిరి లావణ్య నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. వైట్ లైన్స్ తో పాటు స్పీడ్ బ్రేకర్ రేడియం పనులను సైతం వేస్తామని జిఎం తెలిపినట్లు సర్పంచ్ లావణ్య తెలిపారు.




# అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 06 (జనంసాక్షి) :** పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని పండుగ వైభవం చాలా గొప్పవైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో చాలా ఆకర్షణీయంగా పల్లె వాతావరణం కళ్లకు కట్టేవిధంగా చాలా చక్కగా ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ ముందస్తు మకరసంక్రాంతి మహోత్సవం నకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీమహాగణపతి, శ్రీ గౌరీమాత విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి పూజా కైంకర్యాన్ని నిర్వహించి వేడుకలను శాస్త్రోంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ పల్లెలో చాలా గొప్పగా సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వైభవోపేతంగా ఆకాశమే హద్దుగా అన్నట్టుగా సోదరభావంతో ప్రేమ ఆప్యాయతలతో చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని విదేశాలలో సైతం ఈ పండుగకు చాలా ప్రాచుర్యం ఉన్నదని మన దేశంలో అవలంభించే పండుగ విధివిదానాలను ఎటువంటి లోటులేకుండా అమలు పర్చి పండుగ వైభవాన్ని ఘనంగా నిర్వర్తిస్తారని మకర సంక్రాంతి కంటేముందు తర్వాత వచ్చే రోజులుగా పరిగణించబడు భోగి, కనుమ ప్రత్యేకత చాలా ఉన్నదని ఈ పండుగలే సంక్రాంతి పండుగను పరిపూర్ణంగా చేస్తుందని తెలిపారు. సమాజంలో నెలకొన్న దుష్టశక్తులను ప్రారద్రోలడానికై భోగభాగ్యాలు సిద్ధించడానికై భోగి పండుగ రోజున ప్రత్యేక పూజలు చేస్తామని భోగి మంటలతో చెడును ప్రారదోలి మంచిని ఆహ్వానిస్తు జీవితం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. కనుమ పండుగ రోజు ఆడపడచులు ఒకరిఒకరు నోములను పంచుకొని పసుపు బొట్టు తీసుకొని వాయినాలను ఇచ్చిపుచ్చుకోవడం సంస్కృతి సాంప్రదాయానికి ఒక గొప్ప నిదర్శనమని గుర్తు చేస్తూ ఈ పండుగ ద్వారా మహిళలకు అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని ఈ పండుగను ప్రతి ఒకరు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని విశిష్టతను వ్యాపింపచేస్తారని తెలిపారు. వేడుకలలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కొత్తకొండ జాతర, మకర జ్యోతి దర్శనం, బొమ్మలు, పిండివంటలు, శ్రీగోదాదేవి కళ్యాణం, రైతు, పంట పోలాలు, సోదిచెప్పడం, పిట్టలదొర విన్యాసాలు, బొమ్మల కొలువు, బసవన్న చేష్టలు, కోడిపందెం చాలా అలరించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి వచ్చిందే తుమ్మెద, సంక్రాంతి గొప్పదనం తెలుసుకోవే తుమ్మెద పలు నృత్యాలు ఆలోచింపచేశాయన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయ, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా కౌలాస్ కోట

**అభివృద్ధి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ**

**జుక్కల్(జనంసాక్షి):** కౌలాస్ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా నని నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను,పుననిర్మానం చేపడతామని తెలిపారు. ఆయన శనివారం ప్రజా పాలనలో భాగంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం కౌలాస్ గ్రామానికి వచ్చారు.జుక్కల్ ఎమ్మె ల్యే తోట లక్ష్మీ కాంతరావ్, కౌలాస్ కోటరాజ వారసులు అనితా సింగ్, అనూప్ సింగ్, వారి కుటుంబసభ్యులు ,కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంత్రిని కోట సమీపానికి తీసుకువెళ్ళి కౌలాస్ కోట విశిష్టతను వివరించారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎంతో చరిత్ర కలిగిన ఈ కోటలోని నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వారు తెలిపారు.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన ఘన చరిత్ర ఈ కౌలాస్ కోటకు ఉందని తెలిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన కోటను పరిరక్షించుకోవడమే గాక ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని వారు కోరారు.అంతరం మంత్రికి, ఎమ్మె ల్యే కు వారు పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. మంత్రి ప్రజాపాలన కార్యక్రమం



వద్దకు వెళ్ళి ప్రజాపాలన సాగుతున్న విధానాన్ని ప్రజలకు,అధికారులకు అడిగి తెలుసుకున్నారు. కౌలాస్ కోట రాజ వారసుల కోరికమేరకు వారి ఇంటికి వెళ్ళి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ సింధూ శర్మ, ప్రభుత్వ అధికారులు,నాయకులు అస్పత్వార్ వినోద్, రమేశ్ కుల కర్ని,విఠల్ పటేల్,ఇమ్రాన్ ఖాన్, వెంకటేష్,సంగమేశ్వర్,మహేందర్ రెడ్డి, నాగిరెడ్డి,చిప్ప మోహన్, శ్యామప్ప పటేల్, కల్లూరి బాల్ రాజ్,కల్లూరి పండరితదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలి

**బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు : ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 06 (జనంసాక్షి):** రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రజలను కోరారు. శనివారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు మూడు రోజుల నుండి బిఆర్ఎస్ భవన్ లో పార్లమెంట్ ఎన్నికలపై కేటీఆర్ సమీక్షిస్తూ ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ ఎంపీలను గెలిపించాలని కోరుచున్నారని అయితే పది సంవత్సరాల రాష్ట్ర పాలన లో ప్రజలకు ఏం లాభం చేశారని ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో ఓట్లు వేయాలని అడుగుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది గనుక ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చక్రం తిప్పి తెలంగాణ సమస్యల పరిష్కారానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందని రాజకీయ జోస్యం చెప్పారు. కరీంనగర్ లో బిఆర్ఎస్ నాయకులు ఎవరు కాంగ్రెస్ లో చేరరని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనడం హాస్య స్పదంగా ఉందన్నారు. ముందుగా మీరు చేరకుండా ప్రతిపక్ష పార్టీల్లోనే ఉంటానని చెప్పాలని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కు బారి మెజారిటీ ఓట్లు వస్తాయన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసిన అవినీతి



బయటకు రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వచ్చే డిసెంబర్ వరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అవినీతి, నియంత పాలన కొనసాగించిన బిఆర్ఎస్ కు రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఓట్ల అడిగే అర్హత లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గతంలో జరిగిన అభివృద్ధిపై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విసిరిన సవాల్ కు ఎంపీ బండి సంజయ్ కుమార్, మాజీ బోయినపల్లి వినోద్ కుమార్ లు ఎందుకు సిద్ధం కాలేదని కొరివి వేణుగోపాల్ అన్నారు. ఇప్పటికైనా ఎవరి హయాంలో కరీంనగర్ పార్లమెంటులో అభివృద్ధి జరిగిందో చర్చించిన తర్వాతనే పోటీకి రావాలని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బోయినపల్లి చంద్రయ్య , సిగిరి శ్రీధర్, బాపురెడ్డి సతీష్ , ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# ఆట

## అభిమానులను అలరించడానికి నిత్యం ప్రయత్నించా

ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటూ అభిమానులను అలరించడానికి నిత్యం ప్రయత్నించా అని ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ తెలిపాడు. గత దశాబ్ద కాలానికిపైగా ఆస్ట్రేలియా కోసం ఆడిన ప్రతిక్షణం అభిమానులు మద్దతుగా నిలిచారని, వారికి కేవలం కృతజ్ఞతలు మాత్రమే సరిపోవన్నాడు. ఆస్ట్రేలియా జట్టుతో తన ప్రయాణం గొప్పగా సాగిందని, ప్రతి క్షణాన్ని ఆస్వాదించానని వార్నర్ చెప్పాడు. వార్నర్ కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ ఆడేశాడు. సిడ్నీ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ (57) చేసి అభిమానులను అలరించాడు. వీడ్కోలు సందర్భంగా వార్నర్ మాట్లాడుతూ కాస్త భావోద్వేగానికి గురయ్యాడు. 'నా కల నెరవేరింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకోవడం అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టుకు గత 18-24 నెలల నుంచి గొప్ప విజయాన్ని దక్కాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజయం, యాషెస్ సిరీస్ డ్రా మరియు వన్డే ప్రపంచకప్ సాధించడంలో నేను భాగమయ్యా. పాక్‌తో 3-0తో ముగించడం అత్యుత్తమ విజయం. కొంతమంది గొప్ప క్రికెటర్లతో కలిసి ఆడినందుకు గర్వపడుతున్నాను. ఆసీస్ కష్టం వెనకున్న ఫిజియోలు, సిబ్బంది అత్యద్భుతం. ఈరోజు ఉదయం స్థానిక కేఫ్‌కి సాధారణంగా నడిచి వెళ్లి.. ఒక యువకుడితో కాఫీ తాగాను.






## టీ20 ప్రపంచకప్ సమరానికి కెప్టెన్‌గా హార్దిక్?

జనవరి 5న జరగనున్న టీ20 ప్రపంచకప్ షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. దీంతో ఏ రోజు ఏ జట్టుతో ఏ జట్టు మ్యాచ్ జరుగుతుందో తెలిపోయింది. షెడ్యూల్ ప్రకారం, ప్రపంచ కప్ 2024 జూన్ 1 నుంచి ప్రారంభమవుతుంది. ఆ తర్వాత జూన్ 5న న్యూయార్క్‌లో ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత భారత్ తదుపరి మ్యాచ్ జూన్ 9న పాకిస్థాన్‌తో జరగనుంది. ఈ క్రమంలో స్టార్ స్పోర్ట్స్ ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ పోస్ట్‌ను విడుదల చేసింది. ఈ పోస్ట్‌లో ఇరు జట్ల కెప్టెన్‌లు ఉన్నారు. దీంతో పాటు టీ20 ప్రపంచకప్‌నకు టీమిండియా కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే ప్రశ్నకు కూడా సమాధానం దొరికినట్లేనని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌కు సంబంధించి ఇరు జట్ల కెప్టెన్‌లతో కూడిన పోస్టర్‌ను షేర్ చేసింది. ఇందులో రోహిత్ శర్మకు బదులుగా హార్దిక్ పాండ్యాను భారత జట్టు కెప్టెన్‌గా చూపించా రు. ఈ పోస్ట్ బయటకు వచ్చిన తర్వాత, 2024 టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్ పాండ్యా టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తాడని స్పష్టమైంది. అయి తే, చాలా మంది నెటిజన్లు హార్దిక్ నాయకత్వంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ శర్మనే సారథ్యం వహించాలని కోరుతున్నారు. మరోవైపు, హార్దిక్ పాండ్యా ఇప్పటికీ పూర్తి ఫిట్‌గా లేదు. అతను జట్టులోకి తిరిగి రావడంపై ఎటువంటి అప్‌డేట్ లేదు. హార్దిక్ పాండ్యా గత ఏడాది కాలంగా టీ20 క్రికెట్‌లో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తు న్నాడు. అయితే ఇప్పుడు గాయం కారణంగా హార్దిక్ జట్టుకు దూరమైనందున, జనవరి 11 నుంచి అఫ్గా నిస్థాన్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉంటాడని భావిస్తున్నారు. ఈసారి 2024 టీ20 ప్రపంచకప్‌కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. టీ20 ప్రపంచకప్ 2024లో టీమ్ ఇండియా గ్రూప్-ఎలో చేరింది. భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, అమెరికా, కెనడా ఉన్నాయి.

## పిచ్ క్యురేటర్లపై స్టెయిన్ అసంతృప్తి!

కేప్ టౌన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. కేవలం ఒకటిన్నర రోజుల్లో ఇరు జట్ల మధ్య 107 ఓవర్లు మాత్రమే పడ్డాయి. కేప్ టౌన్ పిచ్ మ్యాచ్ ప్రారంభం నుంచే ప్రమాదకరంగా మారింది. చాలా బంతులు బ్యాట్స్‌మెన్ పైకి వచ్చి ఇబ్బందులకు గురి చేశాయి. తొలి ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ, రెండో ఇన్నింగ్స్‌లో ఐడెన్ మార్‌క్రమ్ మినహా ఎవరూ పెద్దగా పరుగులు చేయలేకపోయారు. క్రికెట్ చరిత్రలోనే అతి తక్కువ బంతుల్లో ముగిసిన మ్యాచ్‌గా ఇది నిలిచిపోయింది. దీంతో కేప్ టౌన్ పిచ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఈ పిచ్‌పై దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇలాంటి పిచ్‌ను తయారు చేయడం వల్ల అంతర్జాతీయ క్రికెట్‌లో తమ దేశంపై విమర్శలు వస్తున్నాయని డేల్ స్టెయిన్ ఆవేదన వ్యక్తం చేశారు. సిడ్నీ, పెర్త్ పిచ్‌లలో పగుళ్లు ఉన్నా.. అక్కడ 4-5 రోజుల వరకు మ్యాచ్ సాగుతుందని.. కనీసం ఒక్క క్రాక్ లేకుండా మ్యాచ్ ముగియడం వల్ల ఏం లాభం అని విమర్శించాడు. 'పిచ్‌పై పగుళ్లు వస్తే మేం ఎందుకు భయపడతాం?. సిడ్నీ, పెర్త్ పిచ్‌లపై పగుళ్లు ఉంటాయి. ఆ పగుళ్ల మధ్య కారును కూడా పార్క్ చేయొచ్చు. అయినా కూడా ఆ పిచ్‌లపై మ్యాచ్‌లు 4-5 రోజుకు వెళ్తాయి. కనీసం ఒక్క క్రాక్ లేకుండా.. మ్యాచ్ ఇంత వేగంగా ముగియడం వల్ల ఏం లాభం. సమయం గడిచే కొద్దీ పిచ్‌లో మార్పులు రావాలి. రెండు రోజుల్లోపే మ్యాచ్ ముగిస్తే.. దానిని టెస్టు అని ఎలా అంటాం?. ఈ టెస్ట్ మ్యాచ్ అర్థంలేనిది' అని ఎక్స్‌లో పేర్కొన్నాడు. రెండో టెస్టు మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే..



### పాకిస్తాన్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం!

పాకిస్తాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించిం ది. 130 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ ఆడిన డేవిడ్ వార్నర్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు.



వార్నర్ సహా మార్నస్ లబుషేన్ (62) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0 తేడాతో ఆసీస్ క్లీన్‌స్వీప్ చేసింది. దాంతో వార్నర్‌కు ఆస్ట్రేలియా ఘన వీడ్కోలు పలికింది. 68/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో 115 పరుగులకే ఆలౌట్ అయింది. అరంగేట్రం ఆటగాడు సైమ్ అయూబ్ (33) టాప్ స్కోరర్. రిజ్వాన్ (28), జమాల్ (18) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. ఆసీస్ బౌలర్లలో హాజిల్ వుడ్ 4 వికెట్లతో చెలరేగగా.. నాథన్ లయోన్ 3 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ ముందు 130 పరుగుల లక్ష్యాన్ని పాకిస్తాన్ నిలిపింది.



## గుంటూరు కారం భలే క్రేజీ

అతడు, ఖలేజా చిత్రాల తర్వాత త్రివిక్రమ్-మహేశ్ బాబు కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గుంటూరు కారం' పై ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రంలో లిరికల్ సాంగ్స్ లక్షల వ్యూస్‌తో యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సినిమా ప్రీమియర్ షో విషయంలోను రికార్డు సృష్టించింది. 'గుంటూరు కారం' కోసం జనవరి 11న అమెరికాలో 5,408 ప్రీమియర్ షోలు వేయనున్నారు. తెలుగు సినిమా కు ఇన్ని షోలు వేయడం రికార్డని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ సినిమాపై మరోసారి ధీమా వ్యక్తం చేశారు. సినిమా అద్భుతంగా వచ్చిందనీ, తమన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. అయితే ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్ లో జరగాల్సి ఉంది. కానీ సెక్యూరిటీ, పోలీసు అనుమతులు ఇతర కారణాలతో ఈవెంట్ వాయిదా పడింది. ఈ విషయంలో మాత్రం అభిమానులు నిరుత్సాహ పడుతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో నటించారు.

## సంక్రాంతి చుట్టూ సాగే కథ

నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఆషిక రంగనాథ్, రుక్సర్ ధిల్లాన్, మిర్న కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుస్తున్నారు. ఈ సినిమాకి సుమారు రూ. 45 కోట్ల వరకు అయిం దని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతికి విడుదల చెయ్యాలని అనుకొని, విడుదల చేస్తున్నారు. ఎందుకు ఈ సినిమా సంక్రాంతికి విడుదల వ్వాలని ఈ చిత్ర నిర్వాహకులు పట్టు పట్టారు అంటే, ఈ సినిమా కథా నేపథ్యం అటువంటిది అని అంటున్నారు.




ఇకపోతే ఈ సినిమా కథ కొంచెం లీకయింది. ఈ సినిమా కథ మొత్తం మూడు రోజుల్లో జరిగే కథ అని అంటున్నారు. మధ్యలో ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు తప్పితే ఈ సినిమా కథ భోగి నాడు మొదలై కనుమ నాడు ముగుస్తుంది అని అంటు న్నారు. అందుకే ఇది సంక్రాంతి పండగ నేపథ్యం వున్న కథ అని అందుకే సంక్రాంతికి విడుదలైతేనే బాగుంటుందని చిత్ర నిర్వాహకులు రాత్రి పగలు పని చేసి సినిమాని పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. భోగి నాడు ఏమి జరిగింది, దానివల్ల ఎదురయ్యే సంఘటనలు ఏంటి, మళ్ళీ కనుమ నాడు ఈ కథ ఎలా పూర్తయింది అనేదే సినిమా అని అంటు న్నారు. ఈ సినిమాకి చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. నాగ్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాం తి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురా నుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్, అల్లరి నరేష్ ఇంట్రోను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..

జనంసాక్షి సినిమా

టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.



## తండేల్ ప్రచార వీడియో

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' సినిమా షూటింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి చందూ మొండేటి దర్శకుడు, ఈ సినిమాని గీత ఆర్ట్స్ బ్యానర్ మీద అల్లు అరవింద్ సమర్పిస్తుండగా బన్నీ వాసు నిర్మిస్తున్నారు. చిత్ర నిర్వాహకులు ఈ సినిమా మొదటి ప్రచార వీడియో విడుదల చేశారు. నాగ చైతన్య సముద్రం మీదకి చేపలు పట్టడానికి వెళితే, తప్పిపోయి పాకిస్తాన్ దేశానికి వెళ్లి అక్కడ సైనికులకు దొరికిపోతాడు. అక్కడ పాకిస్తాన్ జైల్లో నాగ చైతన్య ఉంటే, ఇక్కడ అతని ప్రియురాలు సాయి పల్లవి సముద్రం ఇవతలి ఒడ్డున అతనికోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ ప్రచార చిత్రాలు ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా తీయడమే కాకుండా, అవి ఎంతో ఉన్నతమైన సాంకేతికతని కూడా వాడినట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే నాగ చైతన్య సముద్రంలోకి వెళ్లడం, పాకిస్తాన్ సైనికులకు దొరికిపోవడం ఇవన్నీ ఎంతో హృద్యంగా చిత్రీకరించారు. 'తండేల్' కథ నేపథ్యం శ్రీకాకుళం దగ్గర జరిగిన ఒక కథ ఆధారంగా తీసుకొని నిర్మిస్తున్నారు కాబట్టి, నాగ చైతన్య శ్రీకాకుళం యాస కూడా బాగానే మాట్లాడటం అలవాటు చేసుకున్నాడు. 'దద్దా గుర్తెట్టుకో, ఈపాలి ఏట గురితప్పేదే లేదేస్. ఇక రాజులమ్మ జాతరే' అని మాటతో ప్రారంభం అవుతుంది. దేవి శ్రీ ప్రసాద్ నేపథ్య సంగీతం ఈ చిత్రాలకి మంచి తోడ్పాటు అందించటమే కాకుండా, ఆసక్తికరంగా ఉండేట్టు చేసింది.



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 జనవరి 2024

# కబ్జాలపై కన్నెర్ర

- తహసీల్దార్ శైలజా అక్రమాలపై ఉన్నతాధికారుల ఆరా
- చర్చనీయాంశంగా మారిన జనం సాక్షి కథనాలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్ (కూరాకుల గోపి):**

ఖమ్మం నగర పరిధిలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు కన్నెర్ర చేస్తున్నారు. ఖమ్మంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను గత అధికార పార్టీ నాయకులు ఆక్రమించుకున్న తీరుపై ఇటీవల జనం సాక్షి వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతుంది. కబ్జాదారుల పై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని, ప్రభుత్వ భూములు పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు. నాయకులతోపాటు వారిచ్చిన లంచాలను పుచ్చుకొని గుడ్డిగా ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించిన అధికారులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



**తహసీల్దార్ శైలజా ఆస్తులపై ఆరా..**

అర్బన్ తహసిల్దార్ గా పనిచేసిన శైలజా భూ అక్రమ దారులకు సహకరించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అందుకు ప్రతిఫలంగా ఖమ్మం నగర చుట్టుపక్కల ప్లాట్లు, భూములను తన బంధువుల పేరుతో కొనుగోలు చేసినట్లు బలమైన ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై దృష్టి సారించిన జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే ఆమె ఆస్తులపై ఆరాతీస్తున్నట్లు సమాచారం. ఎక్కడ ఎక్కడ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసినది, ఎవరి పేరు పై బినామీల రూపంలో కొనుగోలు చేసినది, కొంతమంది దగ్గర నగదు రూపంలో తీసుకున్న మొత్తాన్ని లెక్కిస్తున్నట్లు తెలిసింది. ఇంటిలిజెన్స్ అధికారులు సైతం అర్బన్ తహశీల్దార్ అక్రమాలపై దృష్టి సారించి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమె ప్రభుత్వ భూములను ఎవరెవరి పేరున క్రమబద్ధీకరించిందో తెలుసుకుని చర్యల్లో భాగంగా ఆమెనుండే వివరాలు సేకరించారనే ప్రచారం ఉంది. కుందలకోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను తనకున్న విశేష అధికారాలను అడ్డుపెట్టుకొని ఇస్టానుసారంగా క్రమబద్ధీకరించడం, ఇటువంటి విచారణ లేకుండానే దస్త్రాలను ఉన్నతాధికారులకు పంపించి వారిని కూడా తప్పుదారి పట్టించినట్లు వచ్చినట్లు తెలిసింది. ఇలాంటి వారిపై తీసుకొని చర్యలు భవిష్యత్తులో మరి అధికారి అయిన తప్పు చేయాలంటే భయపడే విధంగా ఉండాలని ఖమ్మం ప్రజలు కోరుతున్నారు. చర్యలు తీసుకోని పక్షంలో ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం కలిగించిన వ్యక్తి ఉద్యోగానికి పనికిరారని, ఇలాంటి అవినీతిపరుల చేతిలో ఇంకా అధికారం ఉంటే ఇంకా మరింత అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, ఆక్రమణలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి గత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో తమకు అధికారం ఇచ్చిన విశ్వాసాన్ని నిలుపుకోవాలని కోరుతున్నారు

# ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలే..

- నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్



**ఖమ్మం, డిసెంబర్ 06 (జనంసాక్షి):** ప్రతి నెలా తప్పకుండా గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ ప్రజా ఉద్యమాలు లాంటివి అని నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్ అన్నారు. శనివారం మంచికంటి భవన్‌లో సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే) ఆధ్వర్యంలో బిపి, షుగర్ , ఫిట్స్ మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయని అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సి వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో మరింతగా వైద్య సేవలు అందించడం కోసం ప్రయత్నాలు చేయాలని, ఈ ఉచిత క్యాంపు నిర్వహణకు తమ సంస్థల నుంచి హార్దిక సహకారం అందిస్తామని సంజయ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, పలు ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి.సుబ్బారావు , జెట్ల రంగారావు బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివ నారయణ రామారావు, పి వాసు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , అరుణా, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఒకే ఎన్నిక నిర్వహించాలి

- వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించొద్దు
- రెండు వేర్వేరు ఎన్నికలు జరపడం ఎంత వరకు సబబు
- రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఒకే ఎన్నిక నిర్వహించాలి
- గతంలో ఢిల్లీ, తమిళనాడు లో ఇదే రకమైన పరిస్థితి
- ఎన్నికల కమీషన్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, జనవరి 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమీషన్ ఒకే ఎన్నిక నిర్వహించకుండా రెండు ఎన్నికలు నిర్వహించడంలో అంతర్యమేమిటని, రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఇటీవల ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి .గతంలో 09-11-2021 రోజున ఇద్దరు ఒకే నోటిఫికేషన్ ద్వారా %మీజ% లుగా ఎన్నిక కాబడిన వారని కానీ ఎన్నికల కమీషన్ వీరి స్థానంలో కొత్త వారిని ఎన్నిక చేసేందుకు వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇవ్వడం ఏంటని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, హైకోర్టు న్యాయవాది భరత్, ఇతర లీగల్ సెల్ సభ్యులతో కలిసి చర్చించి ఎన్నికల అధికారులకు లిఖితపూర్వకంగా ఒక లేఖ సమర్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డితోపాటు మరో నలుగురు ఒకే నోటిఫికేషన్ ద్వారా ఎమ్మెల్సీలుగా ఎన్నిక కాబడిన జరిగిందని, 03-12-2023 రోజున ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తర్వాత ఒకే రోజు రాజీనామా చేసి ఒకే సారి రాజీనామాలు ఆమోదం పొందారని, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులు రెండు ఎన్నికలు నిర్వహించడం ఎంత వరకు సబబన్నారు. రెండు ఎన్నికలు నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి లబ్ది చేకూరేలా ఉందని పేర్కొన్నారు. గతంలో ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాల్లో ఇలాంటి సందర్భాలు వచ్చాయని, దీనిపై ఎన్నికల కమీషన్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలని పేర్కొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమానికి అద్భుత స్పందన

- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి
- ప్రతి 4నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ
- రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





**వెంకటాపూర్(రామప్ప), జనవరి 07 (జనం సాక్షి):** గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు,జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఘన స్వాగతం పలికారు. పాఠశాలల్లో చదివే ప్రతి ప్రాథమిక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా పక్కా కార్యాచరణ అమలు చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ప్రమాణాలు మెరుగుపర్చాలని మంత్రి తెలిపారు. ఒక మంచి సమాజం,దేశం నిర్మాణం కావాలంటే అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని,ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధికాదని,దీనిని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని వారి విధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహించాలని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల గత కొంతకాలంగా ప్రజలలో వచ్చిన విముఖత తొలగించే దిశగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని,దశల వారీగా పాఠశాలల్లో అవసరమైన వసతుల కల్పన చేపడుతున్నామని,ప్రస్తుతం పాఠశాలలకు అత్యవసర పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని అందుబాటులో ఉన్న మేరకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారు లతో ప్రజా పాలన మంత్రి ముచ్చటించి వారు దరఖాస్తు చేసుకున్న పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేసే దిశగా దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో,సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని, ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన లభించిందని,గ్యారంటీ పథకాలపై మంచి అవగాహనతో ప్రజలు వారికి అవసరమైన పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేసి,నిర్దిష్ట ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి పథకాలను అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.మహిళల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని,మహిళల కోసమే ప్రత్యేకంగా 500రూపాయలకు గ్యాస్ సిలిండర్, నెలకు 2500రూపాయల సహాయం వంటి గ్యారెంటీ పథకాలను చేపడుతుందని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమానికి సైతం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంచి స్పందన కనబరిచారని అన్నారు.అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో ఎట్టి పరిస్థితిలో అవినీతికి ఆస్కారం ఉండదని,ప్రభుత్వ పథకాలను అర్హులకు దశల వారీగా పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు పథకాలను అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగమే గ్రామాల్లో ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని అన్నారు .ప్రజా పాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులలో ప్రతి పథకానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ప్రకారం అర్హులకు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ అంకిత్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, ఆర్డిఓ కే.సత్య పాల్ రెడ్డి,ఎంపిటిసి శ్రీలత, హెచ్ఎం రాధిక,తహసిల్దార్ శివకుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చుక్కల దుప్పిని కాపాడిన గ్రామస్తులు

**పెంచికల్‌పేట్, జనవరి 06(జనం సాక్షి):** అడవిలో సంచరించే చుక్కల దుప్పి దారితప్పి మండలంలోని లోడ్పల్లి గ్రామంలోకి ప్రవేశించనట్లు గ్రామస్తులు తెలిపారు. వీధి కుక్కలు తరుముతుండగా గమనించిన గ్రామస్థుడు అలిశెట్టి ప్రసాద్, దానిని కాపాడి ఫారెస్ట్ అధికారులకు బుధవారం సమాచారం అందించాగా వెంటనే అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని గ్రామస్థులకు అవగాహన కల్పించి, చుక్కల దుప్పిని కాపాడిన వ్యక్తిని ప్రశంసించి, దానిని అటవీప్రాంతంలో క్షేమంగా విడిచిపెట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు అరుణ్ రెడ్డి, మహేష్, వాచర్లు మేడి రాజేష్, గోగునూరి శ్రీనివాస్, నందు, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జిహెచ్ఎంసికి జాతీయ అవార్డు




**హైదరాబాద్, జనవరి 06 (జనంసాక్షి) :** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జిహెచ్ఎంసి ప్రతి యేటా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకుంటుంది. సర్వే సర్వెక్షం అవార్డులను జి హెచ్ ఏం సి వివిధ విభాగాలలో ప్రతి ఏటా అవార్డు ను పొందుతున్నది. స్వచ్ఛ సర్వేక్షణ్-2023 లోజాతీయ అవార్డుకు ఎంపిక అయ్యింది అందుకోసం గత నెల డిసెంబర్ 23 వ తేదీ నుండి పది రోజుల పాటు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయం న్ని సేకరించారు. 2024 జనవరి 11వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ స్థాయి అవార్డు ను ప్రకటించనున్న నేపథ్యంలో జిహెచ్ఎంసికి ఇన్విటేషన్‌ను పంపించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 అవార్డు లో భాగంగా ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న సిటీలను (నేషనల్ ర్యాంకింగ్), ఒక లక్ష కంటే తక్కువ ఉన్న జనాభా సిటీ (స్టేట్ అండ్ జోనల్ ర్యాంకింగ్) లో ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేస్తారు. జిహెచ్ఎంసి వాటర్ ప్లస డ్రైయిన్స్ నుండి వేస్ట్ వాటర్ పర్యావరణానికి హాని కలిగించకుండా ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసి బయటకు పంపించారు. రెండు సంవత్సరాల నుండి వాటర్ ప్లస్ సిటీ గా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ సర్టిపై చేసి త్రీ స్టార్ హోదా ను కల్పిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ - 2023 లో గార్బేజ్ ఫ్రీ సిటీ లో ఇదివరకు త్రీ స్టార్ సిటీ ర్యాంకింగ్ జాబితాలో ఉండగా తాజాగా 5 స్టార్ రేటింగ్ పొందనున్నది. జిహెచ్ఎంసి స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుండి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాంకింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 లో గ్రేటర్ హైదరాబాద్ కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కింది. ఇదే సంవత్సరంలో ఓ.డి.ఎఫ్ంం పొందింది. 2019 సంవత్సరంలో జిహెచ్ఎంసి స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు ను పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో బెస్ట్ మెగా సిటీ, ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు పొందింది. 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగా సిటీ అవార్డు ను పొందడం ద్వారా త్రీ స్టార్ హోదాను పొందింది. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్ ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందింది. 2022 సంవత్సరంలో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదా ను పొందింది. తిరిగి ఈ సంవత్సరం కూడా రీ-సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది. జాతీయ స్థాయిలో జి హెచ్ ఏం సి కి అవార్డు రావడం మరింత బాధ్యత పెరిగిందని జాతీయ స్థాయిలో గ్రేటర్ కు అవార్డు దక్కడం లో విశేష కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ఈ సంధ్భంగా మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి కమిషనర్ రోనాల్డ్ రో స్ ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్ట్ కేకే మూర్తి భౌతికకాయానికి ఘన నివాళులు





**సత్తెనపల్లి జనవరి 6 (జనంసాక్షి) :** అకాల మరణం చెందిన సత్తెనపల్లి సీనియర్ జర్నలిస్టు కోట కృష్ణమూర్తి(67) భౌతిక కాయానికి బంధు మిత్రుల అశ్రునైనాల మధ్య శనివారం అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేత పక్కాల సూరిబాబు, సిపిఎం నేత గద్దె చలమయ్య, సిపిఐ నేతలు నరిశెట్టి వేణుగోపాల్, కంబాల శ్రీనివాస్, జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మారూరి పుల్లారెడ్డి, ఐజెయు మాజీ సభ్యులు న్యాయవాది మారూరి లింగారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నందా సాంబశివరావు, జింకా రామారావు, న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, బగ్గి నరసింహారావు తదితరులు మూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ దాదాపు నాలుగు దశబ్దాల పాటు జర్నలిస్టుగా సత్తెనపల్లి అభివృద్ధికి తనవంతు కృషి చేశారని నేటితరం జర్నలిస్టులకు ఆదర్శప్రాయుడంటూ ప్రస్తుతించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105